ANDHRA JYOTI. Vijayawada Regd. No H 0650

★ ★

Telephone 434

122371

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

**చందా రేట్లు**

| | పోస్టు ద్వారా రు. న.పై. | పోస్టు ద్వారా రు. న.పై |
|---|---|---|
| ఒక మాసానికి | 3-75 | 4-25 |
| మూడు మాసాలకు | 11-25 | 12-75 |
| ఆరు మాసాలకు | 22-50 | 25-50 |
| సంవత్సరానికి | 45-00 | 50-00 |

సర్క్యులేషన్ మేనేజరు
ఆంధ్రజ్యోతి, బో. బా. నెం. 334, విజయవాడ-2.

## పక్షి పేరిట బ్యాంకి అకౌంటు

బాన్, జూలై 10 — పక్షి పేరిట బ్యాంకి అకౌంట్లు వుండడం ఆశ్చర్యకరంగానే కనిపించవచ్చు. పశ్చిమ జర్మనీకి చెందిన ఒక గ్రామంలో ఒక ఇంటిపై ఒక కొంగ గూడు కట్టి, ప్రతి సంవత్సరం కొద్ది నెలలు అక్కడ కాపురం వుండి వెళుతుంది. ఆ గూడును ఇంటి యజమాని వదిలిపెట్టకుండా వుండడానికి జీవకారుణ్యం పేరిట ఆ గ్రామస్థులు విరాళాలు వసూలు చేసి ఆ కొంగ పేరిట బ్యాంకులో డిపాజిట్లు చేశారు. ఇంతవరకు ఆ కొంగ అకౌంటులో ఎన్నెందు వేల రూపాయలు జమ చేయబడ్డాయి.

సంపుటి 8 :: సంచిక 11 | విజయవాడ, జూలై 11, 1967 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

# కృష్ణా పొంగడంలో ఆకస్మికానికి మహారాష్ట్ర కారణమా?

## అది ఎగువభాగాన నీటి ప్రవాహాన్ని ఆపివుండవచ్చునని అసెంబ్లీలో మంత్రి ప్రకటన

## నేడే నాగార్జునసాగర్ వద్ద నీటి విడుదల జరగగలదని శ్రీ సిద్ధారెడ్డి వివరణ

హైదరాబాద్, జూలై 10 — కృష్ణానదిలో అయిదు వేల క్యూసెక్కుల నుంచి 25 వేల క్యూసెక్కుల వరకు ఆకస్మికంగా నీటి ప్రవాహం హెచ్చిపోవడానికి కారణం నది ఎగువ భాగంలో నీటిని నిలిపి వుంచడం కారణం కావచ్చునని ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. ప్రభాకరరావు ప్రవేశపెట్టిన కాలింగ్ అటెన్షన్ తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ ఈ విషయం చెప్పారు.

మహారాష్ట్ర ప్రభుత్వం కొయ్న ప్రాజెక్టు రిజర్వాయరులో నీటిని నిలుపుచేసి వుండడం వల్ల నీరు రావడంలో ఆలస్యమైనదని శ్రీ ప్రభాకరరావు పేర్కొన్నారు.

"ఇలాగే ఎంతో కొంత ప్రవాహం అకస్మాత్తుగా పెరిగితే ఈ అదనపు నీటిని మరింత బలపరుస్తుంది. నదీ పరీవాహక ప్రాంతాలలో అకస్మాత్తుగా వర్షాలు పడడం వల్ల కూడా ఇలా జరగవచ్చు" అని మంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ రిజర్వాయరులో ఇప్పటికి 299.6 అడుగుల వరకు పెరిగిన నీటిమట్టం గిందకు అరికట్టగల వంతున ఇంకా పెరుగుతూనే వున్నదని ఆయన అన్నారు.

జూలై 11 వ తేదీన నీటిని విడుదల చేయగలమని ప్రభుత్వం భావిస్తోంది. పశ్చిమవాడకు 13 వ తేదీనాటికి నీరు చేరగలదని, జూలై 14 వ తేదీ నుంచి రైతులు నాట్లు వేసే ఏర్పాటు చేయగలరని శ్రీ సిద్ధారెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వం పరిధిలో వున్న పెద్ద పెద్ద మీడియం నీటిపారుదల ప్రాజెక్టులన్నిటికీ అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా వుండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఇరిగేషన్ ఫలితంగా పొగాకు పండించే ప్రాంతం తగ్గిపోగల నే భయం పండేహాలు ముఖ్యమంత్రి అకారణమైన వన్నారు.



ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగిన ముఖ్యమంత్రుల, రాష్ట్ర ఆహార, వ్యవసాయమంత్రుల సమావేశాన్ని ప్రధాని ఇందిరా గాంధి ప్రారంభించినప్పటి దృశ్యం. అమెరికా కుడిపక్క ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్‌ను, ఎడమ పక్క ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌ని చూడవచ్చు

## నిఘా వరకు విస్తరించిన రెడ్‌గార్డ్స్ చర్యలు

న్యూఢిల్లీ, జూలై 10 — నిఘా పరిహద్దులకైనా రెడ్‌గార్డ్సు కారణంగా పాలదృష్టాంతం. టిబెట్‌లో వారి దౌష్ట్యం కారణంగాను తగిన రక్షణ ఏర్పాటు గైకొనవలసి రక్షణ మంత్రి స్వర్ణసింగ్ తెలియజేశారు.

శ్రీ ఎస్. ఎస్. కాని శ్రీ యశ్‌పాల్ సింగ్‌ల ప్రశ్నలకు సమాధానంగా అనేక రెడ్‌గార్డు టిబెటన్లను బాలురు గురి చేస్తున్నట్టు పొదానామాలలో అనేక దుష్కృత్యాలకు ఒడిగడుతున్నట్టు వార్తలు వస్తున్నవని అన్నారు.

మన రక్షణ విషయంలో దీనివల్ల ప్రత్యక్ష ప్రభావం లేకపోయినప్పటికి మన పరిహద్దులవద్ద క్లిష్ట పరిస్థితులను సూచించే ఈ పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు.

మన దేశ భద్రతకు ప్రాదేశిక సమగ్రతకు అవసరమైన రక్షణ చర్యలు ప్రతిగా గైకొంటున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్‌ను గుర్తించడానికి జోర్డాన్ రాజు సన్నతి

### "టైమ్" పత్రిక వెల్లడి

న్యూయార్క్, జూలై 10 — ఇజ్రాయెల్ అరబ్ దేశాల హక్కులు గుర్తించడానికి అవసరమైతే యూదు ప్రభుత్వాన్ని పంచుకోడానికి జోర్డాన్ రాజు హుస్సేన్ సంసిద్ధంగా వున్నట్టు "టైమ్" పత్రిక వ్రాసింది.

ఒప్పందం ఏర్పడినట్లయితే జూలై 14 వ తేదీ పంచాయతీలో ఈ విషయాన్ని ఓటుకు పెట్టడం జరిగింది.

అందరూ సమైక్యతతో కలసి విశ్వాసంతో వ్యవహరించి నామరూపాన్ని సాధించడమా లేక అరబ్ ప్రపంచం తీవ్ర దుష్ఫలితాలను ఎదుర్కొనడమా అనేది ప్రస్తుత సమస్య అని హుస్సేన్ అన్నట్టు పత్రిక వ్రాసింది.

(తొలివార్తల 4 వ పేజీలో)

## లోకంతీరు

"కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలు చెల్లింపవలసిన బాకీలకే గడువు అడుగుతున్నారు. నీ చిన్న బాకీకి కాస్త పైకి మివ్వకపోవడం తగునటయ్యా!"

## బిజూ పట్నాయక్‌కు అరిగి పాస్‌పోర్ట్

### మే 20వ తేదీన మంజూరు చేసినట్టు మంత్రివివరణ

న్యూఢిల్లీ, జూలై 10 — ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్ పాస్‌పోర్టును మే 20 వ తేదీన రెన్యూ చేయడం జరిగిందని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేశ్ సింగ్ నేడు లోకసభలో సమాధానమిస్తూ చెప్పారు.

ఒరిస్సా మాజీ మంత్రులపై అరోపణలను దర్యాప్తు చేయడానికి ఒక కమిషన్ ను ఏర్పాటు చేయనున్న దృష్ట్యా పాస్‌పోర్టును రెన్యూ చేయరాదని ఒరిస్సా ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయన వివరించారు.

శ్రీ పట్నాయక్ మార్చి 28 వ తేదీన తన పాస్‌పోర్టు రెన్యూల్ కోసం దరఖాస్తు చేశారని ఆయన అన్నారు.

## రాజస్థాన్ అసెంబ్లీనుంచి ప్రతిపక్షాల వాకౌట్

జైపూర్, జూలై 10 — ఒక్క ఇంగ్లీషు మాధ్యమ హైయిర్ అయిన ఉద్యోగులను తీసివేయడం నిరసనగా ప్రతిపక్షాలవారు రాజస్థాన్ ప్రభుత్వం తిరస్కరించినందుకు నిరసన సూచకంగా రాజస్థాన్ అసెంబ్లీ నుంచి తమ సభ్యులందరూ నేడు వాకౌట్ చేశారు.

## గుజరాత్‌కు లోటు బడ్జెట్టు

### రు. 4.35 కోట్ల మేరకు

అహ్మదాబాద్, జూలై 10 — గుజరాత్ అసెంబ్లీకి నేడు ఆర్థిక మంత్రి శ్రీ జస్వంత్ మెహతా సవరించబడిన బడ్జెట్టు అంచనాలను సమర్పించారు. ఈ అంచనాల ప్రకారం మొత్తంలోటు రు. 4.35 కోట్లు.

ఈ లోటును పొదుపు చర్యల ద్వారాను, అదనంగా వనరులను సమీకరించడం ద్వారాను భర్తీచేస్తామని మంత్రి పరిచయం అయితే రెన్యూ ఎర్నింగ్ మాత్రం రు. 6.27 కోట్ల మిగులు చూపెట్టబడింది. క్యాపిటల్ ఎకౌంట్ విభాగంలో లోటు రు. 2.58 కోట్లు.

## "మంత్రిపై పాతపగను సాధించడానికి విధానసభ ఒక వేదికకరాదు"

### ప్రతిపక్ష సభ్యునికి ముఖ్యమంత్రి హితవు

### శ్రీ తోట రామస్వామిపై కొత్త ఆరోపణచేయడానికి యత్నించినందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి తీవ్ర ఆక్షేపణ

హైదరాబాద్, జూలై 10 — తన మంత్రివర్గ సహచరునిపై "చిరకాలంగా వున్న కక్ష"ను తీర్చుకొనడానికి శాసనసభను "వేదిక"గా ఉపయోగించుకొనరాదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ఒక ప్రతిపక్ష సభ్యుని హెచ్చరించారు.

ఒక లాటరీ కంపెనీతో సంబంధం కలిగి వున్నట్టు ఆరోపించబడిన ఒక ట్రాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పదవి నుంచి రాజ్యాంగ మంత్రి శ్రీ తోట రామస్వామికి బదులు అవకాశమన్న విషయం విశదమైనదనీ, అలా చెప్పినందుకు ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ వీరరాఘవరావు ప్రశ్నించినప్పుడు అగ్రహానికి లోనైన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇట్టి హెచ్చరిక చేశారు.

కదిలిన వారంలో శ్రీ వీరరాఘవరావు ఇదే మంత్రిపై పెక్కు తీవ్రమైన ఆరోపణలు చేసి, సభలో పెద్ద సంచలనాన్ని సృష్టించారు.

నేడు ప్రారంభంలో పంచాయతీ రాజ్య మంత్రి మాట్లాడుతూ, నాగరీ కర్నూలులో ఒక "లక్ విజయ్ మోటారు కారు లాటరీకి ఇ. డి. కు సంబంధం వున్నట్లుగా చెప్పబడుతున్నదని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు రిపోర్టు పంపిన విషయాన్ని ధృవపరచారు.

ఈ అరోపణను విమర్శించడానికి సాక్షులెవరు ముందుకు రానందున, ఈ వ్యవహారాన్ని సి. బి. సి. ఐ. బ్రాంచికి నివేదించినట్టు ఆరు గా తత్సంబంధమైన అధికారిని మరొక జిల్లాకు బదిలీచేసినట్టు మంత్రి చెప్పారు.

(యు.ఎన్.ఐ.)

## "సమితిలో చైనా సభ్యత్వాన్ని పొందే సమయం రాగలదు"

### ప్రెసిడెంట్ జాన్సన్ జోస్యం

వాషింగ్టన్, జూలై 10 — ఐక్యరాజ్యసమితిలో చైనా తగు స్థానాన్ని పొందే సమయం రాగలదని నిన్న ఇక్కడి ఒడిదలేన ఒక ఇంటర్వ్యూలో అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ చెప్పారు.

ఇద్దరు పత్రికా విలేకరులకు పెంటాగన్‌లో మొన్న ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ అభిప్రాయాలను వివరించి తెలియజేయవలసిందిగా జాన్సన్ ఉపాధ్యక్షుడు శ్రీ హుబర్టును కోరినట్టు శ్రీ జాన్సన్ వెల్లడించారు.

ఇటీవల జరిగిన గ్లాస్‌బోరో శిఖరాగ్ర చర్చలనుబట్టి సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ కాంతచిత్తుడు, వివేకవంతుడు అన్న అభిప్రాయం తనకు కలిగినట్టు శ్రీ జాన్సన్ పేర్కొన్నారు.

## ఇండియాకు ఫిజో రాకసమస్య

### లోకసభలో శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, జూలై 10 — ప్రస్తుతం లండన్‌లో వున్న ఎ. జెడ్. ఫిజో భారతదేశానికి రానిచ్చే విషయంలో నాగాలాండ్ పరిపాలకులతో సంప్రదించకుండా ప్రభుత్వం ఎట్టి నిర్ణయం గైకొనలేదు అని కె. సి. సింగ్‌దేవ్ కాల్-అటెన్షన్ నోటీసుకు సమాధానంగా విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లా నేడు లోకసభలో ఈ విధంగా హామీ ఇచ్చారు.

భారత్ యువక్ సమితి భారతీయ కార్యవర్గం యువజన సమస్యలను పరిశీలించడానికి వెస్ట్ బెంగాల్ మొదలైనవారంతా న్యూఢిల్లీలో నా. ఏదో ఒక రాష్ట్ర రాజధానిలో గోష్ఠిని నిర్వహించడానికి సిద్ధమయి వుంది.

## "జీతాల్లో వెడకం తగ్గింపు అవసరం"

### లోకసభకు సమర్పితమైన "ఆహారం కొరత పరిస్థితిపై సమీక్ష" హితవు

న్యూఢిల్లీ, జూలై 10 — రానున్న రెండు, మూడు నెలలలోను బియ్యం వాడకాన్ని తగ్గించడం చాలా అవసరమని, మిగులు బియ్యాన్ని సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తమ కాయకష్టులా కృషి చేయాలని ఆహార కొరత పరిస్థితిపై లోకసభకు నేడు సమర్పితమైన సమీక్ష పేర్కొన్నది.

ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే ఈ సమీక్షను నేడు లోకసభకు సమర్పించారు.

ఆహార రంగంలో చాలా క్లిష్టమైన పరిస్థితి కనిపిస్తోంది. 18 నెలలుగా దేశం ఎదుర్కొన్నదని, మరొక మూడు నెలల వరకు అరికట్టి పంట వచ్చే వరకు ఈ క్లిష్ట పరిస్థితి వుండగలదని సమీక్ష తెలియచేస్తున్నది.

రానున్న రెండు మూడు నెలలలో క్లిష్ట పరిస్థితిని తట్టుకొనేందుకు బియ్యం వేడుకలను రాష్ట్రాలు తీవ్రం చేయాలని సమీక్ష చేసింది.

"ఇబ్బందులను దాటి మనం తీరం చేరువకుండా ముందు ఇలాంటి కృషిని రాష్ట్రాలు చేయకపోతే అంతకంటె ఎదురయింపుగ అంశం మరొకటి వుండదు" అని సమీక్ష హెచ్చరించింది.

బియ్యం వాడకంలో పొగాకు చూపెడితే ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడం అంత అవాస్తవంకాదని సమీక్ష పేర్కొంది.

బోషరిస్టు పరిమాణ స్థానాన్ని పెంచడానికై దేశానికి తగిన వాయక శక్తిని సమకూర్చవలసిందిగా యువతరానికి పంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ విజ్ఞప్తి చేసినట్టు బెంగళూరు వార్త.

## టొబాకో బోర్డు ఏర్పాటు అవశ్యకత

### పొగాకు ఎగుమతులపైగోష్ఠిని ప్రారంభిస్తూ కేంద్రానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 10 — పొగాకు పరిశ్రమ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సమన్వయ, సమగ్ర పరిష్కారాన్ని కనుగొనడానికి కాఫీ బోర్డు పద్ధతిపై కేంద్ర ప్రభుత్వం టొబాకో బోర్డును ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

"పొగాకు ఎగుమతుల" పై ఏర్పాటు చేసిన గోష్ఠిని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఈ విజ్ఞప్తి చేశారు. భారత విదేశ వాణిజ్య సంస్థ పొగాకు ఎగుమతుల అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఈ గోష్ఠిని ఏర్పాటుచేశాయి. ఇది రెండురోజులు జరుగుతుంది.

పెక్కు సంస్థలు పొగాకు సమస్యలను చేపట్టినవి. ఇందుకు ఒక బోర్డును ఏర్పాటుచేయడం మంచిదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రస్తుతం భారత వ్యవసాయ పరిశోధన సంస్థ పొగాకు అభివృద్ధిని, అగ్రికల్చరల్ మార్కెటింగ్ అడ్వైజరీ పొగాకువాణ్యంపై అభివృద్ధిని, పొగాకు అభివృద్ధిసంస్థ ఎగుమతులను చూస్తున్నవని ఒకటోడ్డు పిట్టలాంటి సమస్యపరిధి అభిప్రాయకంగా మారగలదని ఆయన అన్నారు.

ఈ గోష్ఠిలో పొగాకు ఉత్పత్తి దారులు లేకపోవడాన్ని బ్రహ్మానంద రెడ్డి విమర్శించారు.

ఉత్పత్తి దారుల శ్రేయస్సును విరక్షించడం ముఖ్యమైనదని ఆయన అన్నారు.

పొగాకు వాణిజ్యంలో ఉత్పత్తిదారులను విస్మరించం జేసి, కొనుగోలుదారులు, ఫ్యాక్టరీ యజమానుల మార్కెట్‌గా తయారైనదని ఆయన అన్నారు.

ఉత్పత్తిదారులకు ఈ పరిశ్రమలో న్యాయమైన భాగస్వామ్యం వుండాలని వారికి చెల్లించే ధరం అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగావుండాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ఇరిగేషన్ ఫలితంగా పొగాకుపండించే ప్రాంతం తగ్గిపోగల నే భయం పండేహాలు ముఖ్యమంత్రి అకారణమైన వన్నారు.

## ఉత్తరప్రదేశ్‌లో మంత్రి రాజీనామా

### శాసనమండలికి జరిగిన ఎన్నికలో అపజయం పొందిన కారణంగా

లక్నో, జూలై 10 — ఉత్తరప్రదేశ్ శాసనమండలికి నిన్న జరిగిన ఉప ఎన్నికలో పోటీచేసి, ఓడిపోయిన రవాణా శాఖ మంత్రి శ్రీ మాస్ సింగ్ వర్మ తన రాజీనామాను ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్‌కు సమర్పించారు.

ఈ ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి అనుమతించింది.

శ్రీ ఎ. ఎన్. ఝా మంత్రివి పదవి. శ్రీ వర్మ నిన్న విలేకరులతో మాట్లాడుతూ కమ పార్టీ అనుమతి చిన్నదే ఉదయం ఇక్కడి సమావేశాలకు శ్రీ వర్మ తాను మంత్రి పదవికి రాజీనామా చేయగల మంత్రి ఎవరికి రాజీనామా చేయడానికి నని చెప్పారు.

1967 జులై 11 మంగళవారం
శ్రీ పరభవనామ సంవత్సరం
ఆషాఢ శుద్ధ పంచమి
తిథి: సా॥ 6.10 మఖ: రా॥ 7.02
వర్జ్యం ఉ॥ 7.25 నుంచి 8.58 వరకు
.. తె॥ 2.35 .. 4.06 ..

1967 జులై 12 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సరం
ఆషాఢ శుద్ధ షష్ఠి
షష్ఠి: సా॥ 4.04 పుష్య: సా॥ 5.42
వర్జ్యం: రా॥ 12.26 నుంచి 1.56 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

## యు. పి. ప్రభుత్వం

"అతుకుల బొంత" గట్టిగా ఎలా వుంటుంది?

ఏపాటి ఒత్తిడి తగిలినా, అది పిగిలి పోవడం ప్రారంభిస్తుంది. ఏ ముక్కకు ఆ ముక్క వేరై పోతుంది.

యు. పి. లోని రాజకీయ పరిస్థితి "అతుకుల బొంత" వ్యవహారాన్ని జ్ఞాపకం చేస్తున్నది అక్కడ అయిదారు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పరచాయి దృక్పథంలో, లక్ష్యాలలో, విధానాలలో వాటికి సామ్యాల కంటె వైరుధ్యాలే హెచ్చు. జనసంఘానికి, కమ్యూనిస్టు పార్టీకి పొత్తేమిటి? ప్రజాసోషలిస్టు పార్టీకి, కమ్యూనిస్టు పార్టీకి సిద్ధాంత సారూప్యం ఏమైనా వున్నదా?

అయినా కాంగ్రెసు వ్యతిరేకత, అధికారం పట్ల మోజు వీటిని ఏకం చేశాయి. కాంగ్రెసు నుంచి రాజీనామా చేసి వచ్చిన శ్రీ చరణ్‌సింగ్ నాయకత్వాన ఈ పార్టీలన్నీ కలిసి మంత్రివర్గాన్ని నిర్మించాయి పరస్పర విరుద్ధమైన ఆశయ లక్ష్యాలుగల ఈ పార్టీలన్నీ కలిసి ఒక మంత్రివరంలో పనిచేయడం "సర్కస్"లో సింహాలు, పులులు, మేకలు ఒకే తొట్టిలో నీరు త్రాగడమే!

యు పి మంత్రివర్గం ఏర్పడిందిమొదలు దానిలోని రాజకీయ పక్షాలమధ్య అడుగడుగునకు అభిప్రాయభేదాలే. ఘెరావ్‌లపై చీలికలు; ధాన్య సేకరణపై వైమనస్యాలు; భూమిశిస్తు రద్దు విషయంలో విభేదాలు; వేతనాల స్తంభన విషయంలో అపోహలు,

అందువల్ల, యు పి. మంత్రివరం ఏ క్షణంలోనైనా కూలిపోవచు నన్న వార్తలు అప్పుడప్పుడు వస్తూనే వున్నాయి దీనికి తగ్గట్టు అధికారపక్షమైన సంయుక్త విధాయక్‌దళ్ నుంచి కొందరు సభ్యులు చీలి కాంగ్రెసులో చేరారు కూడా.

ఇలాంటి పరిస్థితులలో యు పి నుంచి రాజ్యసభలో ఒక స్థానానికి, రాష్ట్ర విధాన పరిషత్తులో మూడు స్థానాలకు జరిగిన ఉపఎన్నికలు అటు ప్రభుత్వ పక్షానికి, ఇటు ప్రతిపక్షమైన కాంగ్రెసుకు ప్రతిష్ఠాత్మకమైనవి కాక బలాబలాల పరీక్షకు అవకాశంగా కూడా పరిణమించాయి అధికార పక్షంలోని చీలికలవల్ల దానికి చెందిన నలుగురు అభ్యర్థులు ఓటమి పొందడం, ఈ నాలుగు స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులే గెలుపొందడం జరిగింది పైగా, ఓడిపోయిన అభ్యర్థులలో ఒక మంత్రి కూడా వుండడం పెద్ద విశేషం ఒక వ్యక్తి రాష్ట్ర శాసనసభలో సభ్యుడు కాకుండా మంత్రివర్గంలో చేరిన తరువాత ఉపఎన్నికలో పోటీ చేసి ఓడిపోవడమనేది మాకు జ్ఞాపకం వున్నంతవరకు మన పార్లమెంటరీ చరిత్రలో బహుశా ఇదే మొదటిసారి (లోగడ బ్రిటిష్ లేబర్ మంత్రివర్గంలో విదేశాంగ మంత్రి పాట్రిక్ గార్డన్ వాకర్ విషయంలో ఇలాగే జరిగింది)

ఒక మంత్రితో సహా మొత్తం నలుగురు అధికార అభ్యర్థులు ఉపఎన్నికలలో వోడి పోవడమనేది అధికార పక్షంలోని చీలికలకు నిదర్శనమనడంలో సందేహం లేదు అందువల్ల చరణ్‌సింగ్ మిశ్రమ మంత్రివర్గం రాజీనామా చేయాలని యు పి లోని ప్రతిపక్షమైన కాంగ్రెసు నాయకులు కోరడం జరిగింది. ఈ ఫలితాలను మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానంగా పరిగణించబోమని, అందువల్ల తాము రాజీనామా చేయనక్కరలేదని. త్వరలోనే జరుగనున్న ఒడెట్టు డిమాండ్లపై వోటింగులో తాము ఓడిపోతే రాజీనామా చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ చేసిన ప్రకటనలో సామంజస్యం లేకపోలేదు ఉపఎన్నికలలో వోడిపోయినంతమాత్రాన మంత్రివర్గం రాజీనామా చేసిన వుదంతం ఇటీవలి బ్రిటిష్ చరిత్రలో సయితం కనిపించదు. బ్రిటన్‌లో మంత్రివర్గ పక్షం ఉపఎన్నికలలో హెచ్చుగా పరాజయం పొందితే, అక్కడ తిరిగి జనరల్ ఎన్నికలకు మంత్రివర్గం పిఫారసు చేసిన సందర్భాలు మాత్రం వున్నాయి. ఇటీవల లేబర్ పార్టీ కూడా కొన్ని ఉపఎన్నికలలో వోటమి పొందింది. మొన్న సింహళంలో కూడా అధికారపక్షం కొన్ని ఉపఎన్నికలలో పరాజయం పొందింది. ఈ రెండు సందర్భాలలోను మంత్రివర్గం రాజీనామా చేయలేదు.

ఏమైనా, యు పి వుదంతం కాంగ్రెసేతర మంత్రివరాలు వున్న ఇతర రాష్ట్రాలలోని పరిస్థితికి కూడా దర్పణం. ఇలాంటి పరిస్థితులలో ఏ క్షణాన ఏ కాంగ్రెసేతర మంత్రివర్గం కూలిపోయినా ఆశ్చర్యపడనక్కరలేదు. "అతుకుల బొంత" మంత్రివర్గాలు ఎంత కాలం నిలుస్తాయి?

## అస్సాం సమస్య

అది నాగ, మిజో జాతీయుల సమస్య కాని వ్వండి, అస్సాం కొండ ప్రాంతాల సమస్య కానివ్వండి – ఏ సమస్యవల్ల నైనా "రాముచావదు, కర్ర విరుగదన్న ధోరణి లో ఇండియా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది, ఏ సమస్యవల్ల నైనా ఇండియా ప్రభుత్వానికి స్థిరమైన అభిప్రాయం లేదనడానికి మొన్న ఢిల్లీలో అస్సాం కొండప్రాంతాల భవితవ్యంపై జరిగిన చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభనే నిదర్శనం.

అటు చైనాతోను, ఇటు పాకిస్తాన్‌తోను సరిహద్దులుగల అస్సాంలోని కొండ ప్రాంతాల భవితవ్య సమస్య కొంత కాలంగా ఇండియా ప్రభుత్వానికి తలనొప్పి కలిగిస్తున్నది అస్సాంలో భాగంగా వున్నందువల్ల తమ అభివృద్ధి కుంటుపడుతున్నదని, అందువల్ల తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని వీరు కొంత కాలంగా ఆందోళన జేస్తున్నారు తమ కోర్కెను ఇండియా ప్రభుత్వం మన్నించకపోతే, తాము ప్రత్యక్ష చర్చకు దిగగలమని వీరు అప్పుడప్పుడు హెచ్చరికలు చేస్తూ వచ్చారు కూడా.

పెద్దగా జనసంఖ్యలేని ఈ ప్రాంతాన్ని మరొక రాష్ట్రంగా నిర్మిస్తే, సైనిక తంత్ర రీత్యా కీలక స్థానంలో వున్న ఈ ప్రాంతం మరిన్ని సమస్యలను సృష్టించవచ్చు. అందువల్ల ఈ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్ర నిర్మాణాన్ని ఇండియా ప్రభుత్వం అంగీకరించలేదు. అస్సాంను, దానిలోని కొండప్రాంతాలను సమాన ప్రతిపత్తితో ఒక "ఫెడరేషన్"గా నైనా రూపొందించాలని కొండ ప్రాంతాల నాయకుల సభ చేసిన ప్రతిపాదనకు ఇండియా ప్రభుత్వం అంగీకరించింది.

అయితే, "ఫెడరేషన్" ప్రతిపాదనకు అస్సాంలో మైదానప్రాంతాల నాయకులు అంగీకరించలేదు. బహుశా వీరి ఒత్తిడికి లొంగి కాబోలు, ఇండియా ప్రభుత్వం ఇప్పుడు "ఫెడరేషన్" ప్రతిపాదనను ఉపసంహరించుకున్నదని కొండప్రాంతాల నాయకులు ఆరోపిస్తున్నారు

ఇండియా ప్రభుత్వం ఫెడరేషన్ పథకానికి ఇప్పుడు సమ్మతించడం లేదు కాబట్టి, దానికి తాము లోగడ తెలిపిన అంగీకారాన్ని ఉపసంహరించుకుంటున్నామని, తమ లక్ష్యమైన ప్రత్యేక రాష్ట్ర స్థాపనకై తాము ప్రత్యక్ష చర్చకు సయితం దిగగలమని కొండప్రాంతాల నాయకులు ఇప్పుడు హెచ్చరిస్తున్నారు.

ఇప్పటికే కుప్పతిప్పలుగావున్న సమస్యలకు తోడు అస్సాంలోని ఈ కొండ ప్రాంతాలలో కూడా కల్లోల పరిస్థితులు ఏర్పడ్డం దేశ భద్రత దృష్ట్యా దాంఛనీయం కాదు, ఈ కొండ ప్రాంతాలను బాహ్యప్రపంచంతో కలిపే నక్షత్ర బారీలో ఇప్పటికే కల్లోల పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆ ప్రాంతంపై చైనా కన్ను వేసినదనడం సుస్పష్టం ఈ పరిస్థితులలో ఈ సమస్య సమరసంగా పరిష్కారం కావడం జరగాలి.

అందువల్ల ఈ కొండప్రాంతాల ప్రజలను నొప్పించడం ఇండియా ప్రభుత్వానికి గాని, త్వరఎడి ప్రత్యక్ష చర్యకు దిగడం కొండ ప్రాంతాల నాయకులకు గాని సముచితం కాదు. ఈ సమస్యా పరిష్కారానికి శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతన నియమించబడిన కమిటీ తిరిగి ఇందుకు సంబంధించిన వారందరితో చర్చలు జరిపి ఆగస్టు నెలాఖరుకు తన నివేదికను సమర్పించాలని ఢిల్లీ సమావేశంలో పాల్గొన్న ఒక కమ్యూనిస్టు ఎమ్.పి చేసిన సూచనకు హోమ్ మంత్రి శ్రీ చవాన్ కూడా అంగీకరించారు. అంతవరకు అన్ని వర్గాలు ఎలాంటి చర్యను తీసుకొనకుండా సహకరించవలసిందిగా ఆయన చేసిన విజ్ఞప్తి పూర్తిగా సమర్థనీయం.

# ఇజ్రాయెల్ సమస్య — సమితి ప్రత్యేక సమావేశం సాధించిందేమిటి?

శ్రీ

## వి. ఎస్. అవధాని

ఈ పరిశీలనలలో పశ్చిమ ఆసియా సమస్యకు వారు ప్రాముఖ్య మివ్వడం లేదు. ఈ మంతనాల వల్ల రాబోతున్న మార్పులను, తమ ప్రయోజనాలను గురించి మాత్రమే వారు ఆలోచిస్తున్నారని శ్రీ కె. ఎస్. పెర్‌వంకర్ అభిప్రాయపడుతున్నారు.

"పశ్చిమ ఆసియా సమస్యలను పశ్చిమ రాజ్యాలు పరిష్కరించలేవు. ఎందుచేతనంటే పశ్చిమ ఆసియా రాజ్యాలపట్ల అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లవైఖరిలో వైరుధ్యమాత్రమేకాక పైరుధ్యంకూడాఉన్నది. ఆదికాక ప్రయోజన దృష్టిలో సమస్యలను పరిశీలించే పశ్చిమ రాజ్యాలకు అర్థం కాని సమస్యఉన్నది.పశ్చిమ ఆసియాలో" అన్నాడు. స్వర్గీయ ఎమ్. ఎన్. రాయ్ ఒకప్పుడు. వారి జ్ఞానం పిఱమవుతున్నందుకు వారి అభిమానులూ, అనుయాయులూ గర్వపడడు కాని విదారపడంలో అసహజమేమీలేదు. విదారం దేనికంటే రాయ్ హెచ్చరికను పాటించి ఆనాడే ఇజ్రాయెల్ ఈజిప్టు తరాదా వీరాలను తుంచివేయనందుకు.

కాగా పోగా జాన్సన్, కోసిగిన్‌లు చైనా హైడ్రోజన్‌బాంబు ప్రయోగం సంగతిని పరిశీలించి ఉండవచ్చు. ప్రపంచ సమస్యల పరిష్కారానికి దోహదపడే ప్రధాన శక్తి చైనా ప్రమాదాన్ని నివారించడమేననే అంశంపై వారు సంకుచితాభిప్రాయానికి వచ్చి, తదనుగుణంగా, ఎవరి వైఖరిని మారు కొనవలసిన అవసరంలేని పద్ధతిలో వియత్నాం యుద్ధంలో పాల్గొనవలెనని శీర్మానించుకున్నారు. కనుకనే, పత్రికలలో ఎకటిత మైనట్టు వారి మధ్య అంత స్నేహభావం ప్రవహించనిదేమో నని ఊహించడం తప్పు కాకపోవచ్చు.

### కొత్త సవాలు

అంచిన ఫలితాలను గ్లాస్‌బరో అదియాయక సమావేశం సాధించక పోవడం, సమితి సర్వసభ ఇజ్రాయెల్–అరబ్ తగాదా గురించి స్పష్టమైన శీర్మానం చేయలేక పోవడం ఎవరికీ ఆశ్చర్యం కలిగించదు. కాని యుద్ధమటూ వస్తే చిన్న రాజ్యాలపై పెద్ద రాజ్యాల మాట ఎంతవరకు చెల్లుబడి అవుతుందనే కొత్త సవాలు ఉత్పన్నమైనది.

బాలామంది చెబుతున్నట్టు వద్దని అమెరికా సంహా చెబుతున్నా వినకుండా యుద్ధం ప్రారంభించినది ఇజ్రాయెల్, అది సమంజసమా? అసమంజసమా? అన్నది ప్రస్తుత సమస్యకాదు. ఇట్టి వైఖరి ఎక్కడికి దారి తీస్తుందనేది పెద్ద సమస్య.

పశ్చిమ రాజ్యాలనుంచి అధిక సాంకేతిక సహాయం పొంది తన దేశంలో పరిశ్రమలను పెంపొందించుకుని, తుదకు అణ్వాయుధాలను కూడా రహస్యంగా తయారుచేసిన ఒక చిన్న రాజ్యం ప్రారంభించే యుద్ధం కారణంగా మానవాళి అంతా బాధపడవలసినదేనా?

ఈ అసమతుల్యతకు నేర్చే గుణపాఠమేమిటో స్పష్టం కావడం లేదా? కొన్ని రాజ్యాలతో కలిసి ప్రపంచ పరిధ్యాప్తంగా కూటాలను అగ్ర రాజ్యాలు సృష్టించి ప్రయోజనం లేదు తమ తమ దేశాల రక్షణకు ఇట్టి కూటాలవసరమని వారు వాదించవచ్చు. కాని వాస్తవంలో యేమి జరుగుతుంది? ప్రమాదకరమైన ఆయుధాలూ, అణుబాంబులూ కొన్ని రాజ్యాల చేతులలోకి వస్తవి. ఎర్రధ నానంగా. పరిస్థితులు అదుపు తప్పినప్పుడు తమ ఆయుధాలు, సాంకేతిక నైపుణ్యంతో అగ్ర రాజ్యాలకే ఎదురుతిరిగే ప్రమాదమున్నది. ఈ గుణపాఠాన్ని పశ్చిమరాజ్యాలు, ముఖ్యంగా అమెరికా గ్రహించనివా? వదని తన హితవుచెప్పినా ఇజ్రాయెలు పెడచెవి పెట్టింది. సోవియెట్ రష్యాను సృష్టించిన ప్రయోజనమేమిటి?

అమెరికా యుద్ధసామగ్రులపట్ల చిన్నరాజ్యాల నమ్మకం తగ్గి పోవడంతో ఆశ్చర్యమేమున్నది ఈ కారణానికి రష్యా కూడా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానో, సైద్ధాంతికంగానో, దౌత్యరూపాలలోనో రంగంలోకి దిగక తప్పని పరిస్థితి యేర్పడుతున్నది. వాస్తవానికి ప్రపంచ రాజకీయాలలో దెబ్బతింటున్న తన ప్రతిష్ఠను పునరుద్ధరించుకోవాలని రష్యా యత్నించడంలో తప్పేమిటి?

ఇజ్రాయెల్–ఈజిప్టు యుద్ధాన్ని సోవియెట్ రష్యా ప్రోత్సహించి పుంపకపోవచ్చు కాని, తన మిత్రులైన అరబ్ రాజ్యాలు యుద్ధంలో దెబ్బతిన్నవి, ఎలోకంగా ఇది తన సమస్య అని సోవియెట్ గ్రహించింది, అంతేకాదు, అరబ్ రాజ్యాలు ఇలా ఓడిపోయి పరిణామం కలిగే విస్ఫుటాలు పశ్చిమ రాజ్యాల లోనే చైనాలోకానీ నేస్తం కలిగితే సోవియెట్ రష్యా ప్రయోజనాలు దెబ్బతింటవి. నూనె ఒక్కటే సోవియెట్ ప్రయోజనం కాదు. తోడ్పడు ఇచ్చిన డబ్బు, సాంకేతిక సహాయం కేవలం తక్కువ కాకపోయినప్పటికీ. సోవియెట్ ప్రయోజనాలవేనని అందరూ వేయడం కూడా పొరపాటే. తన భద్రతకు అరబ్ రాజ్యాల స్నేహమవసరమని సోవియెట్ భావిస్తున్నది. అందులో తప్పేమీ లేదని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు అంగీకరిస్తవి. ఇజ్రాయెల్ ఉనికిని సోవియెట్ రష్యా మన్నించడానికి వీరమార్గ మిదే.

విచిత్రమేమిటంటే ఈ కథలో బ్రిటన్, ఫ్రాన్స్‌లకు ప్రాముఖ్యంలేదు. అంతే కాదు అగ్రరాజ్యాలయిన అమెరికా, సోవియెట్‌రష్యాలు సమాన హోదాలో లేవు ఈనాడు. అధ్యక్షుడు లిండన్ జాన్సన్ సోవియెట్ రష్యా పలుకుబడి క్రమంగా తగ్గిపోతున్నది. అమెరికాకు దీటుగా వ్యవహరించలేక పోతున్నది అంతర్జాతీయ వ్యవహారాలలో. సోవియెట్ రష్యా ప్రతిపాదించిన ప్రశాంత సహజీవన విధానమనేది అమెరికా తే అధిక ప్రయోజనాలను పరిరక్షించదన్న భావం సోషలిస్టు దేశాలలో మాత్రమే కాదు యూరప్ రాజ్యాలకు కూడా ఎక్కువగా వున్నది.

ఇవన్నీ ఎల్లా ఉన్నా అసలు సంగతి ఇజ్రాయెల్ విజయాలలో హెచ్చరికను విస్మరించరాదు. ఆ హెచ్చరిక ఏమిటి? అసలు ఆలోచించకుండా చాలా మంది ఇజ్రాయెల్ పట్ల సానుభూతి ప్రకటించి ఇండియా విదేశ విధానాన్ని విమర్శించుతున్నారు. అగ్రరాజ్యాలన్ని కలిసి బహుజ్ఞాన సమితి ద్వారా సమితి నిబంధనావళి ప్రకారం పరిష్కరించలేని సమస్యను సృష్టించినది ఇజ్రాయెల్. యుద్ధంలో తాను ఆక్రమించుకున్న భూభాగాలను వదలి వెళ్ళేది లేదంటున్నది. జెనోవలెమ్‌ను తన దేశంలో కలుపుకునే ఏర్పాట్లు చేస్తూనే వున్నది ఇది సమంజసమైన వైఖరి ఇండియా విదేశ విధానాన్ని విమర్శించేవారు అనగలరా? పశ్చిమ రాజ్యాలు మాత్రం ఆ విధంగా భావించడం లేదు. కొత్తగా స్వాతంత్ర్యం లభించిన ఆఫ్రికా రాజ్యాలలో చాలా వాటికి ఈ వైఖరివల్ల ప్రమాదం సంభవించే అవకాశమున్నది.

అరబ్ రాజ్యాలకు సోవియెట్ రష్యా సహాయపడడానికి ఇవేవి కారణాలు కావు. తన విదేశ విధాన మొదటి కారణం, రెండవ కారణం–అరబ్ రాజ్యాలతో స్నేహాన్ని సోవియెట్ రష్యా వదులుకునే పరిస్థితి రావడం చైనా ఎదుట చూస్తున్నది. అరబ్ రాజ్యాలతో చైనా స్నేహం పెంపొందితే రష్యాకు ప్రమాదం. రాజకీయంగా మాత్రమే కాదు. దేశ భద్రతలకే పెద్ద ప్రమాదం.

అరబ్ రాజ్యాలకు అవసరమైనంత సైనిక సహాయంగాని, ఆర్థిక సహాయంగాని చైనా ఇవ్వలేకపోవచ్చు. లేక, సహాయపడుతున్నట్టు నటించి అరబ్ రాజ్యాలలో అల్లరులోలాలను మాత్రం సృష్టించగలదు, అటువంటి ప్రమాదాన్ని నివారించే దృష్టితోనే ఇజ్రాయెల్ ఉనికిని సోవియెట్ రష్యా గుర్తించుకున్నది. గుర్తించుకునే అరబ్ రాజ్యాలకు సహాయపడుతున్నది. మూడవ కారణం–అరబ్ రాజ్యాలమీద ఇజ్రాయెల్‌ది పైచెయ్యి అయితే, సోవియెట్ రష్యా అండగా వున్న పశ్చిమాసియా ప్రభుత్వాలను కూలద్రోయడానికి ఇజ్రాయెల్ యత్నించవచ్చు. ఇది భారతీయులు హర్షించదగు పరిస్థితి అవుతుందా?

### తుదిపోరాటం కాదు

"జాతీయవాదం పెంపొందిన తర్వాత మార్క్సిజమ్ అవుతుంది. పారంభంలో మార్క్సిజంలోని జాతీయవాదం కంటె గొప్పజాతీయ వాదులవలె వ్యవహరిస్తారు." అనే సూత్రం ప్రకారం అరబ్ జాతీయవాదం సోవియెట్‌తో స్నేహం ప్రయోజనకరమని భావిస్తున్నది.

సాంకేతిక నైపుణ్యం ఒక తత్వ సిద్ధాంతంగా రూపొందే దేశాలలో జాతీయవాదం గాని, మార్క్సిజమ్‌గాని లేవవు. అంతే కాదు, సమాజ జీవిత విధానమే మారిపోతుంది. పరిశ్రమలను ఆ దృష్టితోనే పెంపొందించుకుంటున్నవి. పశ్చిమ రాజ్యాలు, కొజాపనం. ఉపయోగించే పరికరాలూకు, మన జీవిత విధానానికి మన సమస్యలకూ అలోదనలకు, సంప్రదాయాలకు పొంతన ఉండాలి. అటువంటి పొంతన లేకపోతే అలోదనలు పాసిస్టు పద్ధతిలోగాని లేదా మరొక పద్ధతిలోగాని నిరవధే ప్రమాదమున్నది. ఇజ్రాయెల్ విషయంలో ఈ సంగతి స్పష్టమైనది.

అరబ్‌రాజ్యాలు గతంలో చేసినదంతా ఒప్పని ఎవరూ అనరు కాని, ఒక తప్పుని సరిదిద్దాలనే ఆరాటంతో మరొక తప్పులు చేయరాదు.

ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రారంభించడమూ, యుద్ధంలో ఆక్రమించిన భూభాగాలను తన రాజ్యంలో కలుపుకోవడమూ సమంజసమే అయితే, మన సరిహద్దులలో చైనా పాకిస్తానీల ఆగడాలన్నికూడా సమంజసమే అవుతుంగదా!

ఇజ్రాయెల్–అరబ్ రాజ్యాల మధ్య సామరస్యం రూపొందించడం మొక్కటే ఇప్పటి కర్తవ్యం. ఎంత త్వరగా ఈ పని జరిగితే అంత మంచిది. అరబ్ రాజ్యాలలో చైనా స్థిరపడకముందే ఈ పని జరగాలని అమెరికా, సోవియెట్ రష్యాలు గ్రహించాలి. గ్రహించి తదనుగుణమైన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసభలో ప్రతిపాదించితే ప్రపంచానికి మేలు జరుగుతుంది. ఈ రెండు అగ్రరాజ్యాలు అందుకు పూనుకుంటాయా?

# గోర్కీ రచనలు — భారత స్వాతంత్ర్యోద్యమంపట్ల ఆయన ఆసక్తి

శ్రీ

## బోరిస్ రూదెంకో

పద్నాలుగ్గు సంవత్సరం ప్రపంచ ప్రజలు ప్రపంచ సాంస్కృతిక సాహిత్యాభివృద్ధి చరిత్రలో ఒక ముఖ్యమైన పండుగను జరుపుకుంటారు. అదే రష్యన్ మహా రచయిత మాక్సిమ్ గోర్కీ శతజయంతి.

మాక్సిం గోర్కీ మనకొక గొప్ప సాహిత్య సంపదను ఇచ్చి వెళ్ళాడు. అనేక కథలు, నవలలతోపాటు అయన చాలా వ్యాసాలను కూడా రచించాడు.

సోవియట్ యూనియన్‌లో కల్లా పెద్దదైన లెనిన్ గ్రంథాలయ ప్రాచీన వస్తు భాండాగారంలో, భారతదేశాన్ని గురించి మాక్సిం గోర్కీ రచించిన వ్యాసాలు కొన్ని ఇటీవలనే కనుగొనబడ్డాయి. ఇప్పటి వరకు వాటిని గురించి అంతా మరచిపోయారు.

1112 లో ప్రచురింపబడిన "సోవెర్ మెనిక్" అనే మేగజైను ప్రతులను నేను తిరగవేస్తుండగా, అందులో మూడు సంచికలలో "విదేశాలలో జీవితం" అనే శీర్షిక క్రింద మాక్సిమ్ గోర్కీ వ్రాసిన వ్యాసాలు కనిపించాయి.

భారతదేశాన్ని గురించి మాక్సిం గోర్కీ ఆ వ్యాసాలను వ్రాసి 50 ఏళ్ళు దాటినప్పటికీ, అవి నిన్న మొన్న వ్రాసినట్టుగానే వున్నాయి, ఆ మహారచయిత, మానవతావాది వ్రాసిన ప్రతి వంక్తిలోనూ భారతీయ ప్రజలపట్ల ఆయనకున్న అభిమానం, స్నేహ భావం ద్యోతకమవుతూ వుంది.

మచ్చుకు, ఆ వ్యాసాలలోని కొన్ని వాక్యాలను ఇక్కడ ఉదహరిస్తాను:"..... తమ జాతీయ స్వాతంత్ర్యం కోసమూ, క్రూర బ్రిటిషు పరిపాలనకు వ్యతిరేకంగాను భారతీయులు సాగించే ఉద్యమం ఎంత త్వరగా అభివృద్ధి అవుతోందో ఒక్కసారి చూడండి" ఈ మాటలను గోర్కీ 1912 లో వ్రాశాడు. అభ్యుదయకరమైనభారతీయపత్రికలలో ప్రచురింపబడే వార్తలను బట్టి, భారత దేశంలో సాగే జాతీయ విమోచనోద్యమ స్వభావాన్ని గురించి కూడా గోర్కీ తమ వ్యాసాలలో వ్రాశాడు.

"పారిస్ నగరంనుంచి" భారత జాతీయవాది అయిన కృష్ణవర్మ ప్రచురించే "ఇండియన్ సోషియాలిస్టు" అనే పత్రికలో భారతీయులకు, బ్రిటిషువారికి మధ్యవున్న సంబంధాలనంతో వివరంగావర్ణించబడ్డాయి. భారతీయులు కృష్ణవర్మను మాజీవితో పోల్చుకుంటారు"అని గోర్కీరాశారు.బ్రిటిష్ వైస్రాయి చేసిన ఒక ప్రసంగాన్ని గోర్కీ వ్యంగ్యంగా విమర్శించారు ఆ వైస్రాయి చేసిన ప్రసంగంలో వి వివరాలు శుద్ధ అబద్ధం. బ్రిటిషువారికి,భారతీయులకు మధ్య వున్న సంబంధాలు "శాంతి యుతమైన వి గాను, స్నేహపూరితమైనవిగాను వున్నాయి" అని ఆ వైస్రాయి చెప్పారు. ఈ సందర్భంలో కృష్ణవర్మ వ్రాసిన ఒక రిపోర్టును గోర్కీ ఉదహరించారు. అందులో ఇలా వుంది: "క్రిందటివారంలో వైస్రాయి ఢాకా నగరానికి వచ్చినప్పుడు వివరీతమైన జాగ్రత్తలు తీసుకోబడ్డాయి. వైస్రాయి రావడానికి రెండు గంటల ముందునుంచి స్థానిక అధికారులనుంచి ప్రత్యేక అనుమతి పత్రాలు పొందకుండా పౌరులెవరూ ఇండ్లలోనుంచి బైటికి రాకూడదని కాసేపటిలోనే

బాలామంది చెబుతున్నట్టు వద్దని అమెరికా సంహా చెబుతున్నా వినకుండా యుద్ధం ప్రారంభించినది ఇజ్రాయెల్, అది సమంజసమా? అసమంజసమా? అన్నది ప్రస్తుత సమస్యకాదు. ఇట్టి వైఖరి ఎక్కడికి దారి తీస్తుందనేది పెద్ద సమస్య.

పశ్చిమ రాజ్యాలనుంచి అధిక సాంకేతిక సహాయం పొంది తన దేశంలో పరిశ్రమలను పెంపొందించుకుని, తుదకు అణ్వాయుధాలను కూడా రహస్యంగా తయారుచేసిన ఒక చిన్న రాజ్యం ప్రారంభించే యుద్ధం కారణంగా మానవాళి అంతా బాధపడవలసినదేనా?

ఈ అసమతుల్యతకు నేర్చే గుణపాఠమేమిటో స్పష్టం కావడం లేదా? కొన్ని రాజ్యాలతో కలిసి ప్రపంచ పరిధ్యాప్తంగా కూటాలను అగ్ర రాజ్యాలు సృష్టించి ప్రయోజనం లేదు తమ తమ దేశాల రక్షణకు ఇట్టి కూటాలవసరమని వారు వాదించవచ్చు. కాని వాస్తవంలో యేమి జరుగుతుంది? ప్రమాదకరమైన ఆయుధాలూ, అణుబాంబులూ కొన్ని రాజ్యాల చేతులలోకి వస్తవి. ఎర్రధ నానంగా. పరిస్థితులు అదుపు తప్పినప్పుడు తమ ఆయుధాలు, సాంకేతిక నైపుణ్యంతో అగ్ర రాజ్యాలకే ఎదురుతిరిగే ప్రమాదమున్నది. ఈ గుణపాఠాన్ని పశ్చిమరాజ్యాలు, ముఖ్యంగా అమెరికా గ్రహించనివా? వదని తన హితవుచెప్పినా ఇజ్రాయెలు పెడచెవి పెట్టింది. సోవియెట్ రష్యాను సృష్టించిన ప్రయోజనమేమిటి?

అమెరికా యుద్ధసామగ్రులపట్ల చిన్నరాజ్యాల నమ్మకం తగ్గి పోవడంతో ఆశ్చర్యమేమున్నది ఈ కారణానికి రష్యా కూడా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానో, సైద్ధాంతికంగానో, దౌత్యరూపాలలోనో రంగంలోకి దిగక తప్పని పరిస్థితి యేర్పడుతున్నది. వాస్తవానికి ప్రపంచ రాజకీయాలలో దెబ్బతింటున్న తన ప్రతిష్ఠను పునరుద్ధరించుకోవాలని రష్యా యత్నించడంలో తప్పేమిటి?

ఇజ్రాయెల్–ఈజిప్టు యుద్ధాన్ని సోవియెట్ రష్యా ప్రోత్సహించి పుంపకపోవచ్చు కాని, తన మిత్రులైన అరబ్ రాజ్యాలు యుద్ధంలో దెబ్బతిన్నవి, ఎలోకంగా ఇది తన సమస్య అని సోవియెట్ గ్రహించింది, అంతేకాదు, అరబ్ రాజ్యాలు ఇలా ఓడిపోయి పరిణామం కలిగే విస్ఫుటాలు పశ్చిమ రాజ్యాల లోనే చైనాలోకానీ నేస్తం కలిగితే సోవియెట్ రష్యా ప్రయోజనాలు దెబ్బతింటవి. నూనె ఒక్కటే సోవియెట్ ప్రయోజనం కాదు. తోడ్పడు ఇచ్చిన డబ్బు, సాంకేతిక సహాయం కేవలం తక్కువ కాకపోయినప్పటికీ. సోవియెట్ ప్రయోజనాలవేనని అందరూ వేయడం కూడా పొరపాటే. తన భద్రతకు అరబ్ రాజ్యాల స్నేహమవసరమని సోవియెట్ భావిస్తున్నది. అందులో తప్పేమీ లేదని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు అంగీకరిస్తవి. ఇజ్రాయెల్ ఉనికిని సోవియెట్ రష్యా మన్నించడానికి వీరమార్గ మిదే.

విచిత్రమేమిటంటే ఈ కథలో బ్రిటన్, ఫ్రాన్స్‌లకు ప్రాముఖ్యంలేదు. అంతే కాదు అగ్రరాజ్యాలయిన అమెరికా, సోవియెట్‌రష్యాలు సమాన హోదాలో లేవు ఈనాడు. అధ్యక్షుడు లిండన్ జాన్సన్ సోవియెట్ రష్యా పలుకుబడి క్రమంగా తగ్గిపోతున్నది. అమెరికాకు దీటుగా వ్యవహరించలేక పోతున్నది అంతర్జాతీయ వ్యవహారాలలో. సోవియెట్ రష్యా ప్రతిపాదించిన ప్రశాంత సహజీవన విధానమనేది అమెరికా తే అధిక ప్రయోజనాలను పరిరక్షించదన్న భావం సోషలిస్టు దేశాలలో మాత్రమే కాదు యూరప్ రాజ్యాలకు కూడా ఎక్కువగా వున్నది.

ఇవన్నీ ఎల్లా ఉన్నా అసలు సంగతి ఇజ్రాయెల్ విజయాలలో హెచ్చరికను విస్మరించరాదు. ఆ హెచ్చరిక ఏమిటి? అసలు ఆలోచించకుండా చాలా మంది ఇజ్రాయెల్ పట్ల సానుభూతి ప్రకటించి ఇండియా విదేశ విధానాన్ని విమర్శించుతున్నారు. అగ్రరాజ్యాలన్ని కలిసి బహుజ్ఞాన సమితి ద్వారా సమితి నిబంధనావళి ప్రకారం పరిష్కరించలేని సమస్యను సృష్టించినది ఇజ్రాయెల్. యుద్ధంలో తాను ఆక్రమించుకున్న భూభాగాలను వదలి వెళ్ళేది లేదంటున్నది. జెనోవలెమ్‌ను తన దేశంలో కలుపుకునే ఏర్పాట్లు చేస్తూనే వున్నది ఇది సమంజసమైన వైఖరి ఇండియా విదేశ విధానాన్ని విమర్శించేవారు అనగలరా? పశ్చిమ రాజ్యాలు మాత్రం ఆ విధంగా భావించడం లేదు. కొత్తగా స్వాతంత్ర్యం లభించిన ఆఫ్రికా రాజ్యాలలో చాలా వాటికి ఈ వైఖరివల్ల ప్రమాదం సంభవించే అవకాశమున్నది.

అరబ్ రాజ్యాలకు సోవియెట్ రష్యా సహాయపడడానికి ఇవేవి కారణాలు కావు. తన విదేశ విధాన మొదటి కారణం, రెండవ కారణం–అరబ్ రాజ్యాలతో స్నేహాన

# ఉత్తరప్రదేశ్ రవాణా మంత్రి ఓటమి

## రాజ్యసభకు, విధాన పరిషత్తుకు కాంగ్రెసు అభ్యర్థులు నలుగురు గెలుపు

### మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని శ్రీ త్రిపాఠి ప్రకటన

లక్నో జులై 9—

ఉప ఎన్నికలలో తమ అభ్యర్థులు ఓడిపోయినప్పటికి మంత్రివర్గం రాజీనామా చేయ లసిన అవసరంలేదని ఉత్తర ప్రదేశ్ ఐక్య లెజిస్లేటివ్ పార్టీ నేడు నిర్ణయించినది.

రాజ్యసభకు శాసన మండలికి జరిగిన ఉప ఎన్నికలలో ఐక్య లెజిస్లేటివ్ పార్టీ అభ్యర్థులు నలుగురు ఓడిపోవడంతో ఆ పార్టీకి అధికారంలో వుండే హక్కు లేదని యు పి కాంగ్రెసు నాయకులు వాదించారు

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గం సభ్యులు మూడు గంటలపేపు జరిగిన సమావేశంలో ఈ ఎన్నికల ఓటమి దృష్ట్యా రాజీనామా చేయవలసిన అగత్యంలో వి నిర్ణయించడం జరిగినది.

మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ ఒక ప్రకటన చేస్తూ విధాన పరిషత్ రాజ్యసభ ఇవ్వెన్నికలలో ఐక్య లెజిస్లేటివ్ పార్టీ అభ్యర్థులు నలుగురు ఓడిపోయారని అన్నారు

ఈ ఎన్నికల్ని అవిశ్వాస ప్రకటనగా తీసుకొనవలసి లేదని అయన స్పష్టపరచారు

ఎనిమిది శాసనసభ బై డెలు సమావేశం జరుగుతున్నవని, ఏ రాష్ట్ర గ్రాంటు అయిన వుట్టికి శాసనసభ అంగీకరించినపక్షంలో ఆ రోజున మంత్రివర్గం రాజీనామా చేయ గలదని అయన అన్నారు.

శాసనసభలో పక్షాలవారు ప్రభుత్వం కోల్పోవడం తో ఐక్య లెజిస్లేటివ్ పార్టీ మంత్రివర్గం రాజీనామా చేయాలని అనేక మంది యు. పి. కాంగ్రెసు నాయకులు నేడు కోరారు.

రాజ్యసభ శాసన మండలి ఉపఎన్నికలలో ఐక్య లెజిస్లేటివ్ పార్టీ అభ్యర్థు లందరూ ఓడిపోవడంతో అధికార లేదు హక్కు మంత్రివర్గానికి లేదని వారు వాదించారు.

ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా చేయాలని యు పి పిసిసి కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కమలాపతి త్రిపాఠి కోరారు. శ్రీ చరణ్‌సింగ్ ప్రజాస్వామ్యంలో ఏవిధమైన విశ్వాసం అయినా ఉంటే యు పి మంత్రివర్గం అధికారం మంచి వైదొలగాలని శ్రీ త్రిపాఠి అన్నారు.

నేటి పరిణామం శాసనసభ్యుల అవిశ్వాస ప్రకటనగా అయిన అభివర్ణించారు

యు.పి. కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ హెచ్.ఎన్ బహుగుణ ఒక ప్రకటన చేస్తూ మంత్రివర్గ సభ్యులు ఓడిపోవడంతో ముఖ్యమంత్రి అయిన మంత్రివర్గం రాజీనామా చేయాలని దానిని అవిశ్వాస ప్రకటనగా పరిగణించాలని అన్నారు

కాంగ్రెసు ప్రధానికార్యదర్శి శ్రీ వి. వి. గుప్త వ్యాఖ్యానిస్తూ ఇవ్వెన్నికలలో కాంగ్రెసు అభ్యర్థు లందరూ ఎన్నిక కావడం. మంత్రివర్గ విధానాలలో శాసన సభ్యులకు విశ్వాసం లేదని స్పష్టపరిచినదని. అందుచేత ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరారు.

మత శిబిరాలకు అభివృద్ధి విరోధకులకు రాష్ట్రంలో స్థానంలేదని నేటి ఎన్నికఫలితం రుజువుచేసినదని శ్రీ గుప్త అన్నారు

ఎన్నిక ఫలితాల ప్రకటన అనంతరం కాంగ్రెసు లెజిస్లేటివ్ పార్టి సభ్యులను ఉద్దేశించి శ్రీ గుప్త మాట్లాడుతూ పంయుక్త పోలిస్తు పార్టీ నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ తన ప్రవర్తనను మార్చుకొనక పోయినపక్షంలో తమ పార్టీ తగిన చర్యగై కొనగలదని అయన హెచ్చరించారు.

### ఓటమికి కృషిక్ విధాయక దళ్ కారణమట

పంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ రాజనారాయణ్ యాదవ్ ఒక ప్రకటనలో ఈ ఓటమికి కారణం కృషిక్ విధాయక్ దళ్ కారణమని అన్నారు

తమవర్గం పి యు ఎయోజనాల సాధనకు కృషిక్ విధాయక్ దళ్ ప్రయత్నించినదని అయిన ఆరోపించారు

### ఎన్నికల ఫలితాలు

నలుగురు కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందారు.

ఓడిపోయినవారిలో రవాణా శాఖమంత్రి శ్రీ మాన్‌సింగ్‌వర్మ కూడా వున్నారు. శ్రీ వర్మ ఉభయసభలకు సభ్యుడు కావలసి వస్తుంది అయిన ఏకైక ఎమ్ ఎల్ సి వర్గంనుండి అసెంబ్లీకి గెలుపొందవలసి వుంటుంది.

పంయుక్త విధాయకదళకు విధానసభలో 218 మంది సభ్యులు వున్నారు.

రాజ్యసభకు ఒకరు విధాన పరిషత్తుకు నలుగురు కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందారు

ఉత్తర ప్రదేశ్ సంయుక్త విధాయక మంత్రివర్గం రాజీనామా యివ్వాలని శ్రీ కమలాపతి త్రిపాఠి నేడొక ప్రకటనలో కోరారు.

కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి ఇందుమతి రవి రస్యాగ్రకొనగలదని అయన అన్నారు.

# మంత్రివర్గం రాజీనామా తప్పదా?

లక్నో జులై 9 - శాసనసభ నుంచి నేడు శాసనమండలికి జరిగిన ఇవ్వెన్నికలు అధికార ఎత్తిమైన ఐక్య లెజిస్లేటివ్ పార్టీ అభ్యర్థులు నలుగురూ ఓడిపోవడంతో మంత్రివర్గం రాజీనామా త్వరలో సంభవమని కాంగ్రెసు వర్గాలవారు అంటున్నారు.

నేడు ఉత్తర ప్రదేశ్ శాసన సభ నియోజక వర్గంనుంచి రాజ్యసభకు 14 ఖాళీ ఎన్నికలతో గెలుపొందారు.

అయిదు ఓట్లు చెల్లనివని ప్రకటించడం జరిగినది

రవాణా మంత్రి శ్రీ మాన్‌సింగ్‌వర్మపై కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ప్యారిలాల్ జరిగిన తటస్థ 48 ఓట్ల మెజారిటీ వచ్చింది.

శ్రీ తలీరికు 248 శ్రీ మాన్‌సింగ్‌కు 180 ఓట్లు వచ్చాయి. మొత్తం 420 ఓట్లు పోలయినవి. వాటిలో 12 ఓట్లు చెల్లలేదు.

శ్రీ అలురాయ్‌శాస్త్రి మరణం వలన ఏర్పడిన ఖాళీకి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కరిల్ విధాన పరిషత్‌కు ఎన్నికయ్యారు.

పంయుక్త విధాయకదళ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుధ ప్రసాద్ త్రిపాఠి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రమాకాంత్ చేతిలో 11 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

లోకసభకు ఎన్నికయిన శ్రీమతి సావిత్రి శ్యామ్ (కాంగ్రెసు) రాజీనామా వలితంగా విధాన పరిషత్ సభ్యత్వానికి ఆమె రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక జరపవలసి వచ్చింది.

మరొక సంయుక్త విధాయకదళ్ అభ్యర్థి శ్రీ గయాప్రసాద్ విధాన పరిషత్‌కు పోటీ చేసి. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ త్రిపాఠి బలా చేతిలో నాలుగు ఓట్ల తేడాతో ఓడిపోయారు

శ్రీ మహావీర్ సింగ్ లోకసభకు ఎన్నిక కావడంతో ఈ సీటు ఖాళీ ఏర్పడినది.

## శబ్దం కంటే రెండు రెట్లు వేగంగా పయనించే విమానం

### రష్యా చేత పథమంగా ప్రదర్శన

మాస్కో జులై 9—రెండు సూపర్ సోనిక్ విమానాలను రష్యా నేడు ప్రదర్శించినది.

శబ్ద వేగంకంటే రెట్టింపు అధికంగా వుండే జెట్ విమానాన్ని. హెలికాప్టర్ వలె దిగి తిరిగి ఎగురగలిగిన జెట్ విమానాన్ని ప్రదర్శనలో వుంచారు

రెక్కలను అడిస్తు ఎగురగల జెట్ విమానం శబ్దానికంటే రెండు రెట్లు వేగంగా పయనిస్తుంది

ఈ రకపు విమానం తయారు చేయడంలో రష్యా ఎక్కువ రాష్ట్రాలను అధిగమించినది

## ఇజ్రాయెల్ దురాక్రమణ ఖండన

### సమితి తీర్మానం ఆమోదించి గట్టిగా కోసిగిన ఆశాభావం

మాస్కో జులై 9—ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండిస్తూ, అరబ్ భూభాగంనుంచి సైన్యాలను ఉపసంహరించాలని సమితి జనరల్ అసెంబ్లీ "ఇజ్రాయెల్ లేదా కొంతకాలం తరువాత" తీర్మానాన్ని ఆమోదించగలదని తాను శ్వసిస్తున్నట్లు రష్యా ప్రధాని కోసిగిన ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆశాభావం వ్యక్తపరచారు.

ఫ్రెంచి రేడియో ప్రతినిధి రష్యా ప్రధానిని ఇంటర్వ్యూ చేశారు

దురాక్రమణదారుగా ఇజ్రాయెల్ ను ఖండించి. అరబ్ భూభాగాలనుంచి సేనల ఉపసంహరణకు అవసరమైన తన్నులన్నింటిని రష్యా గ్రహించగలదని అయిన అన్నారు.

# నిజాంసాగర్ ఆనకట్టు ఎత్తు పెంపుదల

### ముఖ్యమంత్రి వెల్లడి

బోధన్ జులై 9—పూడికతో నిండిపోయిన నిజాం సాగర్ డాం ఎత్తును పెంచనున్నట్లు ముఖ్యమంత్రి నేడిక్కడ జరిగిన ఆయకట్టుదారుల సమావేశంలో హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

దీనికి మూడు కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

## వెలాసెస్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు

### ఆల్కహాల్ ఫ్యాక్టరీ రజతోత్సవాల సందర్భంలో కేంద్రానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 9—

ఆల్కహాల్ దరలను పెంచాలని మొలాసెస్‌మీద రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

దక్కనునగరలో ప్రభుత్వ ఆల్కహాల్ ఫ్యాక్టరీ రజతోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ ప్రస్తుతం ఆల్కహాల్ ధరలు చాలా తక్కువగా ఉన్నట్లు అయిన చెప్పారు

ప్రభుత్వ రంగంలోవున్న ఈ ఫ్యాక్టరీ లాభాలను సంపాదించడంతో పాటు సమర్థవంతంగా నడుపబడుతున్నందుకు అయిన హర్షం వెలిబుచ్చారు

1941 సంవత్సరంలో ఆరు లక్షల పెట్టుబడితో ఈ పరిశ్రమ స్థాపించబడింది రెండవ ప్రణాళిక కాలంలో రూ మిగ్గి ది లక్షల దీనిమీద వ్యయం చేయబడింది. 1964 వరకు ఈ పరిశ్రమ సంవత్సరానికి సగటు లాభాలు 3 2 లక్షలు తీస్తున్నది. గత రెండు సంవత్సరాల నుంచి ఇది అయిదు లక్షల మేరకు పెరిగింది. ఈ ఫ్యాక్టరీలో తయారైన ఆల్కహాల్ రాష్ట్రంలోను, బయట కూడా 48 పరిశ్రమలకు సరఫరా చేయబడుతున్నది. ఇప్పుడు రోజుకు పదివేల గ్యాలన్ల ఆల్కహాల్ ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతున్నది

పరిశ్రమల శాఖ కార్యదర్శి, విశాఖపట్నం ఫ్యాక్టరీ చైర్మన్ శ్రీ వి. శ్రీ. రావు ఈ ఆల్కహాల్ ఫ్యాక్టరీ యాజమాన్య వ్యవహారాలు చూస్తున్నారు ఫ్యాక్టరీ అభివృద్ధిని సమీక్షిస్తూ కార్మిక అల్లర్ల మూలంగా ఈ ఫ్యాక్టరీలో ఏవి ఆగిపోయిన సంఘటన ఒకటికూడా లేదని అయన అన్నారు. ఈ ఫ్యాక్టరీకి సంబంధించినంతవరకు యాజమాన్యం కార్మికులమధ్య సుహృద్భావ సంబంధాలు ఉన్నట్లు అయిన చెప్పారు.

చీఫ్ గ్లిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ జి. వి. ఎస్. మణి స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో ప్రస్తుతం ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం, కార్మికులమధ్య కొనసాగుతున్న సుహృద్భావ సంబంధాలు ఇకముందు కూడా కొనసాగేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు.

చెరకు ఉత్పత్తి దారులు పండదార ఫ్యాక్టరీకి చెరకును ఎట్టి అంతరాయం లేకుండా సరఫరాచేయాలని, దానివల్ల ఆల్కహాల్ ఫ్యాక్టరీకి మెలాసెస్ లభించాలని శ్రీ ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

చెరకు ఉత్పత్తి దారులు ఖండసారి పండదార ఫ్యాక్టరీకు తమ చెరకు అమ్మడానికి సదుపరుతున్నారని, ఎక్కువ రేటు లభించడమే అందుకు కారణమని ముఖ్యమంత్రి అన్నారు.

దొంగ సారా కాపు ఫలితంగా బెల్లంధరలు విపరీతంగా పెరిగి పోయాయని అయిన అన్నారు.

ప్రారంభంలో ఈ ఫ్యాక్టరీలో పనిచేసే సీనియర్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి సత్కారాలను బహూకరించారు. ఈ సత్కారాలు తీసుకున్న వారిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ ఉన్నారు.

శ్రీ రామదేవన్ ధన్యవాదాలు అర్పించారు.

## జపాన్‌లో పెనుతుపాను

### 200 మంది మృతి

టోక్యో, జులై 9 — జపాన్‌లో నేడు పెనుతుపానుకుగురై 200 మంది మరణించినట్లు, 68 మంది జాడతెలియనట్లు అధికార వర్గాల అందనా.

తుపాను నేటి ఉదయం క్యూషు దీవిని తాకినది.

సుడి తరియుకూలి మూడు గృహాలు ధ్వంసంకాగా, పదిమంది మరణించారు

# అయిదువేల సంవత్సరాలనాడు విలసిల్లిన భారత నాగరికత

జైపూర్, జులై 9—

పురాతత్వ శాఖవారు రాజస్థాన్‌లో జరిపిన రెండు త్రవ్వకాలద్వారా కేవలం ఆ ప్రాంతంలో నే కాక దేశం మొత్తంలో పట్టణ నాగరికత ప్రారంభ దశలకు సంబంధించిన కొన్ని ముఖ్య వివరాలను తెలుసుకోవడం సాధ్యపడింది.

వేదకాలంనాటి సరస్వతి, దృషద్వతి నదులు ఈ ప్రాంతం గుండా ప్రవహించాయని భావించబడుతున్నది వీటిలో ఒకటి హరప్పా నాగరికతకు పూర్వపు చిహ్నాలను బయల్పరుస్తున్నది. ఇక్కడ వివరించిన ప్రజలు తీర్చిదిద్దిన రాజులు, భవంతులు. మురుగునీటి పారుదల సౌకర్యాలు కలిగిఉన్నట్లు ఈ త్రవ్వకాలు తెల్పుతున్నాయి

రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాకు చెందిన సూరత్‌ఘర్ ప్రాంతంలో కాళీబంగన్ అనే చోట ఈ త్రవ్వకాలు జరిగాయి పురావస్తు శాఖ, మ్యూజియంల డైరెక్టర్ డాక్టర్ సత్యవ్రతశాస్త్రి ఈ త్రవ్వకాలకు సంబంధించిన ఒక అధికార నివేదికలో ఈ నాగరికత క్రీస్తు పూర్వం 2700 నుంచి 1750 సంవత్సరాలవరకు విలసిల్లినట్లు అభిప్రాయం వెలిబుచ్చారు. ఒక పాత్ర తరువు కిలో మీటర్‌లో ఈ ప్రజలు వివసించిన చిహ్నాలున్నాయి

హరప్పా నాగరికతకు చెందినవారు కాళీబంగన్ చేరినప్పుడు దాని రక్షణకై పట్టి ఇటుకలతో ఒక ప్రాకారాన్ని కట్టడం జరిగింది. హరప్పా నాగరికతకు అంతకు పూర్వపు నాగరికతకు మధ్య కాలంనాటి జీవితావశేషాలను తెలపగల ఒక పొర ఇక్కడి కనిపించింది.

# ఉస్మానియా విద్యార్థుల పరీక్ష రుసుము హెచ్చింపు

### గేమ్స్, లైబ్రరీ, మేగజైన్ మున్నగు ఫీజులలో రు 12 మేరకు మినహాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జులై 9—

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం నుంచి పరీక్ష రుసుము హెచ్చించే అవకాశం వున్నది.

ట్యూషను రుసుమును నూటికి 20 వంతులు హెచ్చించాలని ఉస్మానియా విశ్వ విద్యాలయం లో నిర్ణయించినది.

నాన్ యూనివర్సిటీ రుసుములలో విద్యార్థికి 12 రూపాయలమేరకు మినహాయింపు చేయడానికి నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డితో విద్యార్థి ప్రతినిధులు జరిపిన చర్చలలో అంగీకరించినట్లు తెలుస్తున్నది.

(నాన్ యూనివర్సిటీ రుసుములు అంటే గేమ్సు ఫీజు. లైబ్రరీ ఫీజు. మాగజైన్, ఇతర రుసుములు)

ఈ సవరణ పాయాలు దృష్ట్యా పాలీనా విద్యార్థి అదనంగా 24 రూపాయలకు బదులు 12 రూపాయలు చెల్లించవలసి వుంటుంది.

## ఇజ్రాయెల్-సిరియా యుద్ధవిరమణ శ్రేణి

### సమితి పరిశీలకుల ఉనికికి టెల్ అవీవ్ అంగీకారం

టెల్ అవీవ్, జులై 9 — సిరియా-ఇజ్రాయెల్ యుద్ధ విరమణ శ్రేణిలో సమితి పరిశీలకుల ఉనికి ఇజ్రాయెల్ అంగీకరించినట్లు ఇజ్రాయెలీ అధికారులు నేడిక్కడ వెల్లడించారు.

భద్రతాసంఘం గనుక ఉపయుక్తమని భావించిన పక్షంలో సూయెజ్ కెనాల్ ప్రాంతంలోకూడా సమితిపరిశీలకులకు ఇజ్రాయెల్ అభ్యంతరం చెప్పబోదని అయిన అన్నారు

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ గత రాత్రి జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ తాను గత మంగళవారం (నాలుగవ తేదీ) సూయెజ్ ప్రాంతంలో సమితి పరిశీలకులను పంపాలని చేసిన ప్రతిపాదనకు ఇజ్రాయెల్ గాని, ఈజిప్టుగాని సమాధానం పంపలేదని చెప్పారు

## సోవియెట్ నౌకాదళం

### పోర్టుసయ్యద్‌కు రాక

మాస్కో, జులై 9— రష్యా నౌకాదళంకు చెందిన యుద్ధ నౌకలు రేపు పోర్టు సయ్యద్‌కు వస్తాయని టాస్ నేడు ప్రకటించినది.

ఈజిప్టు ఆహ్వానం పై గా నౌకాదళం పోర్టు సయ్యద్‌కు వస్తున్నాయి.

పూనాలో కె. డి. ఎంకి అను ఒక మిఠాయి వర్తకునికి పోస్టుకార్డు పంపిన బెయిల్ కింద 1750 రూపాయల జరిమానా విధిస్తూ జులై ఏడవ తేదీన అదివరలో పెనాల్టీ జారీచేసినట్లు అధికార వర్గాలు అందనా.

# కేంద్ర వ్యవసాయ శాఖ పునర్వ్యవస్థీకరణ

## అధికోత్పత్తి కార్యక్రమం సమర్థవంతంగా అమలు జరపడానికి నూతన పథకం

### కోటిన్నర ఎకరాలకు పుష్కలంగా మేలురకం వంగడాలు, ఎరువులు, సస్యరక్షణమందుల సరఫరా

న్యూఢిల్లీ, జులై 9—

వివిధ వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుజరపడానికి కేంద్ర వ్యవసాయ శాఖను పునర్వ్యవస్థీకరించుతున్నట్లు 1966-67 సంవత్సరపు వార్షిక నివేదికనుబట్టి తెలుస్తున్నది.

వ్యవసాయ శాఖ నిబ్బందివి. పంటలను గరిష్ఠ ఉత్పత్తి సాధనకు వినియోగించడానికి ఈ క్రింది కార్యక్రమం తలపెట్టబడింది.

(ఎ) పథకాలను రూపొందించడం. అమలు జరపడం. కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యత సాంకేతిక అధికారులకు అప్పగించడం వీటితోపాటు సలహాలు ఇచ్చే బాధ్యత కూడా వారిమీద ఉంటుంది

(బి) ప్రతి అధికారి బాధ్యతలు సువ్యవస్థితంగాను. స్వతంత్రంగాను ఉండే విధంగా వారివి బాధ్యతలను పునర్వ్యవస్థీకరించడం.

### అధికోత్పత్తి కార్యక్రమం

ప్రభుత్వం తలపెట్టిన వ్యవసాయోత్పత్తులను అధికం చేసే కార్యక్రమం ఈ సంవత్సరం ఒక కోటి 60 లక్షల ఎకరాలలో అమలు జరుపుతారని తెలుస్తున్నది. ఈకార్యక్రమం అమలు క్రింద కి వచ్చిన భూములకు కావలసిన నాణ్యమైన విత్తనాలు, రసాయనిక ఎరువులు, సస్యరక్షకమందులు, వాటిని ఉపయోగించే యంత్రాలు పూర్తిగా సరఫరా చేయబడతాయి.

దీంతోపాటు ఇరిగేషన్ సౌకర్యాలు పుష్కలంగా ఉన్న ప్రాంతాలలో ఎక్కువ పంటలు పండించే కార్యక్రమం కూడా అమలు జరుపుతారు ఈ కార్యక్రమం క్రింద పిలుస్తున్నచోట మూడు పంటలు కూడా పండించబడతాయని ఈ వార్షిక నివేదికను బట్టి తెలుస్తున్నది.

ఈ సంవత్సరం 75 లక్షల ఎకరాలలో తక్కువ కాలంలో ఎక్కువ రాబడినిచ్చే పంటను ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలుస్తున్నది.

## సూయజ్‌పై ఆధిపత్యానికి ఇజ్రాయెల్ యత్నం?

### భారీ ఎత్తున సేనలను సమీకరిస్తున్నట్టు కయిరో ఆరోపణ

కయిరో, జులై 9—సూయజ్ కాల్వ తూర్పువైపున కంటూరా ప్రాంతంలో ఇజ్రాయెల్ సేనలు భారీఎత్తున సమీకృతమవుతున్నట్టు ఈజిప్టు నేడు ఆరోపించినది.

కడచిన 24 గంటలలో ఒక బ్రిగేడ్‌ను ఇజ్రాయెల్ ఆ ప్రాంతానికి తరలించినట్టు అందనా

సూయజ్ కాల్వ పక్కను ఒడ్డుకు రావడానికి ఇజ్రాయెలీ సేనలు ప్రయత్నించవచ్చునని. సూయజ్ కాల్వపై ఆధిపత్యం సంపాదించి, దానిని పొడల రాకపోకలకు తిరిగి తెరవాలని వాంఛిస్తున్నదని కయిరో వర్గాలవారు భయ సందేహాలను వ్యక్తపరచారు.

ఎట్టి పరిణామాన్నయినా ఎదుర్కొనడానికి ఈజిప్టు సర్వసన్నాహాలను చేస్తున్నది.

## చైనాకు బ్రిటన్ తీవ్ర నిరసన

### హాంకాంగ్ సంఘటనలను పురస్కరించుకొని

లండన్, జులై 9—హాంకాంగ్ సరిహద్దు పట్టణం షాటోకోలోని విన్ జరిగిన సంఘర్షణలను పురస్కరించుకొని బ్రిటిష్ ప్రభుత్వం చైనాకు తీవ్రనిరసన తెలియజేసినట్టు విదేశాంగ శాఖ కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

పికింగ్‌లోని బ్రిటిష్ దౌత్యప్రతినిధి తన స్వంత కోరికపై చైనా విదేశాంగ కార్యాలయానికి వెళ్ళి విన్ హాంకాంగ్‌లో జరిగిన సంఘటనలకు చైనాకు తీవ్ర నిరసన తెలియజేసినట్టు ఈ ప్రకటనలో చెప్పబడింది.

## మిస్ ఫతిమాజిన్నా మరణం

కరాచీ, జులై 9—పాకిస్తాన్ నిర్మాత మహమ్మదాలీజిన్నా సోదరిమణి మిస్ ఫతిమాజిన్నా నేడు అకస్మాత్తుగా ఇక్కడ స్వగృహంలో మరణించారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో అమె కడచిన ఎన్నికలలో పోటీచేసి ఓడిపోయారు.

## బీహార్ శాసన మండలినుంచి మంత్రి వాకౌట్

పాట్నా, జులై 9— బీహార్ శాసన మండలి నుంచి విన్న స్థానిక సంస్థల మంత్రి శ్రీ లోలా ప్రసాద్‌సింగ్ వాకౌట్ చేశారు.

సభ ముందున్న బిలుల ఇంగ్లీషు అను వాదాలను సభ్యులకు అందచేయాలన్న కాంగ్రెసు సభ్యుడు రామానంద సింగ్ అభ్యంతరాన్ని మండలి చైర్మన్ అనుమతించడంతో వారికి విరసన సూచకంగా మంత్రి శ్రీ లోలాప్రసాద్ వాకౌట్ చేశారు.

సభలో శ్రీ లోలాప్రసాద్ ఒక బిల్లును ప్రవేశపెడుతుండగా శ్రీ సింగ్ పై అభ్యంతరాన్ని లేవనెత్తారు. సభలో ఉపయోగించదగు భాషగా హిందీని ప్రకటించినందున సభలో ఇంగ్లీషును వాడరాదని మంత్రి చెప్పారు

కాని ఈ వ్యవహారాలు దేవనాగరి లిపిలో హిందీలోజరగాలని కౌన్సిల్ మాన్యుయల్‌లో ఒక నిబంధన వున్నదని. కాని దాని ఉనికి బిలుదన ప్రకారం పార్లమెంటు దట్టం చేసి మరొకటి అదేరీతి ఏర్పరుంతం కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టే లేక కౌన్సిల్ ఆమోదించే బిల్లుల అధికారపాఠాలు ఇంగ్లీషులో వుండాలని శ్రీ రామానంద సింగ్ వాదించారు.

శ్రీ సింగ్ అభ్యంతరాన్ని మండలి చైర్మన్ శ్రీ దేవశరణ్‌సింహ అనుమతించారు.

మంత్రి వాకౌట్ చేసిన తర్వాత మండలి సమావేశాన్ని గంటపేపు చైర్మన్ వాయిదా వేశారు.

## బందరులో కెన్నెడీ రోడ్డుమీద వున్న వంతెన పతనం

బందరు, జులై 9 — బందరు పట్టణానికి ఎత్తుమీదగా బందరు కాల్వపైవున్న ఒక వంతెన శుక్రవారం రాత్రి కూలిపోయింది.

దర్లపల్లిమండి బందరు వస్తున్న ఒక లారీ ఈ వంతెన మీదనుంచి వస్తూవుండగా ఈ వంతెన కూలిపోయింది. లారీ డ్రయివరు మిగతావారు గాయ పడకుండా ప్రమాదం నుంచి తప్పించుకొని సురక్షితంగా వున్నారు.

బందరు-దర్లపల్లి రోడ్డులో ఈ వంతెన ప్రముఖమైనది. చింతగుంటపాలెం, కలేఖాన్ పేటలను ఈ వంతెన కలుపుతుంది బస్సు రాకపోకలను నిలుపుదల చేసి దారిమళ్ళించారు.

ఈ వంతెనను 70 ఏళ్ళక్రితం నిర్మించారట. 40 ఏళ్ళక్రితం ఒకసారి మరమ్మత్తు చేశారట. ఈ వంతెన కెన్నెడీ రోడ్డుమీద వున్నది. ఈవంతెనను ఇటీవలనే హైవేస్‌శాఖకు అప్పగించారు.

కలెక్టర్ జయకర్ పి. జాన్సన్, తదితర అధికారులు వంతెన కూలిన ప్రదేశానికి వెళ్ళిచూచి వచ్చారు.



## హాంకాంగ్‌లో తిరిగి అల్లర్లు

### ఒక పోలీసు మృతి: నలుగురు వ్యక్తుల అరెస్టు

హాంకాంగ్ జులై 9 — పోలీసు గస్తీ కేంద్రంపై నేడిక్కడ ఒక గుంపు దాడి చేసిన పరిణామంగా ఒక పోలీసు వ్యక్తి మరణించినట్టు తెలుస్తున్నది.

కరపత్రాలు పంచిపెడుతూ, రాకపోకలకు అవరోధం కల్గించుతున్న 150 మంది వ్యక్తులుగల ఒక గుంపు పోలీసు దర్యాప్తు చేయడానికి అనేసమయం ఈ సంఘటన జరిగింది.

తదుపరి పోలీసులు కాల్పులు జరపగా ఒకపౌరుడు మరణించినట్టు తెలుస్తున్నది. ఈ సందర్భంలో నలుగురిని అరెస్టుచేసినట్టు ఒక అధికార ప్రతినిధి చెప్పారు. మిగతా వివరా లేమీ తెలియలేదు.

నిన్న జరిగిన సంఘటనలలో అయిదు గురు పోలీసులు మరణించడం. 12 మంది గాయపడడం జరిగింది. ఇటీవల హాంకాంగ్ చరిత్రలో ఇటువంటి సంఘటనలు మున్నెన్నడూ జరగలేదు.

## రష్యా వైమానిక పాటవం

### ప్రపంచంలో ఏ ప్రాంతంపైనైనా అణ్వస్త్ర మెరపు దాడి చేయగలదట

మాస్కో, జులై 9 — ప్రపంచంలో ఎక్కడైన దురాక్రమణ దాడులపై అణ్వస్త్రాలతో మెరపు దాడి జరిపేందుకు ఖండాంతర మిసైలీలను ప్రయోగించే విమానాలు రష్యాకువున్నట్టు విమానదళం కమాండర్ మార్షల్ కాన్‌స్టాంటైన్ వెర్షినిన్ నేడు వెల్లడించారు.

కొన్నివందల కిలోమీటర్ల దూరంలో వుండే లక్ష్యాలపై అణ్వస్త్రాలను ఈ విమానాలు మిసైలీలతో అణ్వస్త్రాలను ప్రయోగించగలవని అయిన విమాన దినోత్సవం సందర్భంలో పేర్కొన్నారు.

## ప్రధానితో జ్యోతిబాసు భేటీ

న్యూఢిల్లీ, జులై 9— పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కలకత్తా ట్రాం కంపెనీ యాజమాన్యాన్ని స్వీకరించే ప్రతిపాదనలను గురించి అయిన ప్రధానితో చర్చించినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనను తన మంత్రివర్గ సహచరుల ముందుంచగలనని శ్రీమతి గాంధి చెప్పినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసిన ఈ ప్రతిపాదనను సానుభూతితో పరిశీలించగలనని కూడా ఆమె శ్రీ బాసుకు చెప్పినట్టు విశ్వసించబడుతున్నది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీమతి గాంధి పశ్చిమబెంగాల్ శాంతిభద్రతల పరిస్థితులను కూడా ముఖ్యంగా నక్సల్‌బారి మరణాలను శ్రీ బాసుతో చర్చించినట్టు తెలుస్తున్నది

## ఆర్థిక మంత్రితో గజేంద్ర గడ్కర్ చర్చలు

న్యూఢిల్లీ, జులై 9— కరవుభత్యం హెచ్చింపు విషయమై కేంద్రప్రభుత్వం నియమించిన కమిషన్ అధ్యక్షులు శ్రీ వి. గజేంద్ర గడ్కర్ నేడు ఉపముఖ్యమంత్రి శ్రీ మొరార్జీదేశాయీని కలుసుకున్నారు.

అదనపు కరవుభత్యాలు చెల్లించే బదులు ధరలను స్థిరీకరించవలసియాలన్న ముఖ్యమంత్రుల సూచనల దృష్ట్యా కేంద్ర ఉద్యోగుల కరువు భత్యాన్ని హెచ్చించే విషయాలపై వీరు ఉభయులు చర్చించారని తెలుస్తున్నది.

ప్రతి పన్నెండు నెలలో పది పాయింట్లు చొప్పున పెరిగే జీవన వ్యయ సూచికను బట్టి కరవు ప్రభుత్వాన్ని పెంచాలని ఈ కమిషన్ సూచించింది.

## గురునానక్ జీవిత చరిత్ర

### రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ, జులై 9— సిక్కుమత ప్రవర్తకుడు గురునానక్ జీవిత చరిత్రను రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడిక్కడ ఆవిష్కరించారు. పార్లమెంటు సభ్యుడు డాక్టర్ గోపాల్‌సింగ్ ఈ గ్రంథాన్ని ఇంగ్ల

# బౌద్ధులపై పాకిస్తాన్ అత్యాచారాలు

## ఇతర అల్పసంఖ్యాక వర్గాలపట్ల కూడా అనుచిత విధానాలు

### నెహ్రూ - లియాకత్ ఒప్పందంలోని నిబంధనలను అది అమలుచేయడం లేదని లోకసభలో విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, జులై 10 —

ఒప్పందానికి విరుద్ధంగా అల్పసంఖ్యాకవర్గాలను పాకిస్తాన్ కడగండ్లపాలుచేస్తున్న సంగతి తనకు తెలుసునని విదేశాంగమంత్రి శ్రీ ఎమ్ సి చాగ్లా నేడు లోకసభలో చెప్పారు.

"పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గాలు పరిగాచూడడం లేదన్న, వారిపట్ల వివక్షణ చూపెట్టబడుతున్న దన్నఆందాలు నాకు తెలుసు" అని శ్రీ చాగ్లా అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో బౌద్ధులపై దాడి జరిగినదన్న వార్తలపై వేసిన ప్రశ్నలకు శ్రీ చాగ్లా సమాధానం ఇస్తూ పై విధంగా అన్నారు.

నెహ్రూ.లియాకత్ ఒప్పందం ఇప్పటికీ అనువర్తిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాల క్షేమము, మనుగడల పరిరక్షణ బాధ్యత పాకిస్తాన్ ప్రభుత్వానిదేనని శ్రీచాగ్లా స్పష్టీకరించారు. ఎప్పుడైతే ఈ బాధ్యతను నిర్వర్తించడంలో పాకిస్తాన్ ప్రభుత్వం విఫలమవుతుందో అప్పుడు సంఘటనను పాకిస్తాన్ దృష్టికి తెస్తూవుంటామని వివరం చేశారు.

### నిజమే

తూర్పు పాకిస్తాన్‌లో చటగాంగ్‌లోని కాక్స్ బజారులోవున్న బౌద్ధులవాడపై దాడి చేసి వారి ఇళ్ళను దోచుకొని, ఇళ్ళకు నిప్పుపెట్టారని, 25 మంది బౌద్ధులను తండేలా కొద్దిమంది స్త్రీలనుప్పు మిగతా బౌద్ధ స్త్రీ లందరికూ మానభంగాలు చేశారని పత్రికలలో వచిన వార్తలు నిజమేనా అని శ్రీ సి. కె. భట్టాచార్య ప్రశ్నించారు.

ప్రభుత్వానికి అందిన సమాచారాన్నిబట్టి ఈ వార్తలు నిజమేనని తేలిందని శ్రీ చాగ్లా జవాబు ఇచ్చారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి, శ్రీ కె ఎస్ గుప్త, శ్రీ డి ఎన్, తివారి, శ్రీ కందప్పన్, శ్రీ బలరాజ్‌మధోక్ మరి పెక్కుమంది సభ్యులు అల్పసంఖ్యాకవర్గాలపై పాకిస్తాన్‌లో జరుగుతున్న దౌర్జన్యాల పట్ల ఆందోళన వెలిబుచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమిచేస్తున్నదో తాము తెలుసుకొనగోరుతున్నామని వారు అడిగారు.

శ్రీ చాగ్లా జవాబిస్తూ, అల్పసంఖ్యాక వర్గాలను అణచివేస్తున్నట్లు లేక దౌర్జన్యం జరుపుకున్నట్లు ప్రభుత్వానికి తెలిసినప్పుడల్లా అట్టి సంఘటనను పాకిస్తాన్ ప్రభుత్వం దృష్టికి తెచ్చి వివరణ తెలియ చేస్తున్నామని చెప్పారు.

ఇలా దౌర్జన్యానికి గురియైన బౌద్ధులలో కొంతమంది బర్మాకు వలస వెళ్ళిపోయారని ఒక్కరు కూడా ఇండియాకు రాలేదని శ్రీ చాగ్లా చెప్పారు.

## తూర్పు పాకిస్తాన్‌లో మతకలహాల వార్త

### యదార్థమేనని లోకసభలో మంత్రి చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, జులై 10— తూర్పు పాకిస్తాన్‌లోని కాక్సు బజారులో మతకలహం రేగినట్టు యు. ఎన్. ఐ. వార్తాసంస్థ ఇచ్చిన వార్త ప్రభుత్వం దర్యాప్తు వల్ల ధృవపడినట్టు విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లా నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ సి. కె. భట్టాచార్య ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చాగ్లా ఈ వార్తల ప్రకారం ఏప్రిల్ ఒకటవ తేదీన ఆ పట్టణంలో బౌద్ధుల నివాసంచే ప్రాంతంలోగల ఇండ్లను లూటీచేసి తగులబెట్టినట్టు, 25 మందిని తండేలను చంపినట్టు ఎవరో కొద్దిమందితప్ప స్త్రీలనందరను మానభంగం చేసినట్టు తెలియజేశారు.

పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గాలవారికి రక్షణ కల్పించడం ఆ ప్రభుత్వం బాధ్యత అని. అయితే భారత ప్రభుత్వం పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకులపై జరుగుతున్న దౌర్జన్యకాండను గురించి, నెహ్రూ లియాకత్ ఒడంబడిక మేరకు పాక్ ప్రభుత్వానికి తెలుపుతూ వస్తున్నదని అన్నారు.

ఈ సంఘర్షణలో బౌద్ధులు అనుభవించిన బాధలు ఇండియాకు ఎవరూ రాలేదని, బర్మా పారిపోయారని శ్రీ చాగ్లా చెప్పారు.

కేరళలో నిర్మింపదలచిన ఇడికీ హైడ్రో - ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలమధ్య విబేధాలున్న కారణంగా మరి నాల్గు మాసాల వరకు ఎట్టి నిర్ణయం జరగబోదని న్యూఢిల్లీ వార్త.

కాఫీబోర్డులో లోకసభ ప్రతినిధిగా శ్రీ మాగంటి అంకినీడుగారు ఎన్నికైనారు

## సూయజ్ వద్ద సమితి పరిశీలకులు

### ఇజ్రాయెల్ దృక్పథం

జెరూసలెం, జులై 10— సూయజ్ కాల్వ పొడవునా తాత్కాలిక సమితి యుద్ధవిరమణ పరిశీలనకు ఇజ్రాయెల్ అంగీకరించగలదని ఇజ్రాయెలీ అధికారవర్గాలు వెల్లడించాయి.

శాంతి ఒప్పందం జరిగేవరకు మాత్రమే సమితి పరిశీలక బృందం వుండడానికి ఇజ్రాయెల్ అంగీకరిస్తుందని ఈ వర్గాలు వెల్లడించాయి అంతేగాని శాశ్వత ఏర్పాట్లు ఆమోదయోగ్యం కావని వారు అన్నారు.

## భట్టాచార్య ప్రసంగం వార్త ప్రచురణలో దొర్లిన తప్పులు

### ఢిల్లీ పత్రిక క్షమాపణ

న్యూఢిల్లీ, జులై 10— ఈ నెలలో హాంగ్‌కాంగ్ పద్దులపై చర్చ జరిగినప్పుడు శ్రీ సి. కె. భట్టాచార్య ప్రసంగాన్ని తమ పత్రికలో తప్పుగా ప్రచురించినందుకు "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ఢిల్లీ ప్రతి ఎడిటర్ వి దా రా న్ని తెలియచేస్తూ తనకు లేఖ వ్రాశారని స్పీకర్ శ్రీ ఎన్.సంజీవరెడ్డి నేడు లోకసభలో తెలియజేశారు.

పత్యూల ప్రసంగాలను క్లుప్తీకరించడంలో ఒక సబ్-ఎడిటర్ చేసిన పొరపాటువల్ల శ్రీ డాంగే చెప్పిన మాటలు శ్రీ భట్టాచార్య అన్నట్లు వార్తలో ప్రచురితమైనవని తన లేఖలో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ఢిల్లీ ప్రతి ఎడిటర్ వివరించారు.

స్పీకర్‌కు, పత్యువికి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ఎడిటర్ మరొక లేఖ వ్రాస్తూ క్షమాపణలు చెప్పుతున్నారు.

ఈ వివరణను, తెలిపిన విషయాన్ను తమ పత్రికలో ప్రచురించవలసిందిగా "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ఎడిటర్‌ను తాను కోరగలనని స్పీకర్ చెప్పారు.

అమెరికా లోనైన హజారీ బాగ్ జిల్లాలో వర్షపాతం చాల ప్రోత్సాహకరంగా వున్నదని డిప్యూటీ కమిషనర్ జులై తొమ్మిదవ తేదీన ప్రకటించారు.

## సంక్షిప్త వార్తావళి

ఫ్రెంచి ప్రభుత్వం జులై 10 వ తేదీ నుంచి గాసొలైన్ ధరను లిటర్‌కు రెండు సెంతైములు చొప్పున పెంచడానికి ఆయిల్ కంపెనీలకు అనుమతినిచ్చింది. డీజెల్ ఫ్యూయల్ పెంపుకూడా హెచ్చింది. సూయజ్ కాల్వ మూసివేత కారణంగా పెట్రోల్ రవాణా ఖర్చులు అధికమైనందున ధరలను పెంచవలసి వచ్చిందట.

• • •

ఇండియా రూపాయి విలువను తగ్గించిన పరిణామంగా నేపాల్ ఆదాయం 12½ శాతం వరకు తగ్గిపోయినట్లు అర్థమౌతూన్నది. కాని 1966-67లో నేపాల్ విదేశీమారకం నిల్వలు 33 కోట్ల నుంచి 36 కోట్ల రూపాయలవరకు పెరిగాయి.

• • •

అమెరికా యూనియన్‌నగర ఒక పెద్ద ఆయిల్ కంపెనీని జాతీయం చేయడానికి ఉద్దేశించిన బిల్లును జులై ఎనిమిదవ తేదీన పెరూ దిగువసభ ఆమోదించినది. ఈ బిల్లు ఇదివరకే సెనేట్ అంగీకారాన్ని పొందింది. ఇక ప్రెసిడెంట్ ఆమోదముద్ర పడవలసే తరువాయి.

• • •

జులై తొమ్మిదవ తేదీన రెండు అమెరికన్ యుద్ధ విమానాలు విడి విడిగా తమ గగన పరిధిని అతిక్రమించినట్టు చైనా ఆరోపించింది. అమెరికా సేనల కృత్యంచదర్శనల పట్ల తీవ్రమైన విరసత తెలపడానికి చైనా విదేశాంగశాఖ ప్రతినిధి అధికార మిచ్చినట్టు పీకింగ్ వార్తాసంస్థ ప్రకటించింది. ఇది అమెరికాకు చైనా చేసిన తొలి వహెచ్చరిక కాగలదు.

• • •

టోక్యో కేంద్రంలో కమ్యూనిస్టు అనుకూలురైన విద్యార్థులను, పోలీసులను మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలో 166 మంది గాయపడినట్టు జులై 10 వ తేదీన పోలీసులు తెలియజేశారు. గాయపడినవారిలో పోలీసు అధికారులు అధికంగా వున్నారు. జపనీస్ కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీల ఆధ్వర్యాన లక్షమంది నాడు అమెరికా వ్యతిరేక ప్రదర్శన జరిగినప్పుడు ఈ సంఘర్షణ చెలరేగింది.

• • •

కేరళలో మార్క్సిస్టు కమ్యూనిస్టుల ద్వారా, వారి పార్టీ వంపుల ద్వారా నిషిద్ధమైన చైనీస్ ఎంబసీ సాహిత్యం ప్రచారంలోకి తీసుకొని రాబడుతున్నట్టు జూన్ 28వ తేదీన ఒక ఇంగ్లీషు దిన పత్రికలో వెలువడిన వార్త నిరాధారమైనదని ప్రాథమిక పరిశీలనలో వెల్లడైనట్టు జులై 10వ తేదీన అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి తెలియజేశారు.

• • •

న్యూఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో రాష్ట్రాల ప్రణాళిక గురించి చేసిన సూచనలు అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పి. ఆర్. కులకర్ణి వ్యాఖ్యానిస్తూ, గత ఎంబ్లో ప్రభుత్వం చేసిన కృషివలి ఎరిగిన వారెవరు ఈ ఉర్పులకు ప్రాధాన్య మివ్వబోరన్నారు.

• • •

బీహార్ రెవిన్యూమంత్రి శ్రీ ఇంద్రదేవ్ నిన్న తమ రాష్ట్రంలో నక్షత్రబారి వంటి పంచుటనిలు తల మొత్తబడ్డవన్న అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. అట్టి తీవ్ర పరిణామాలు సంభవించకముందే సత్వరమైన పునఃసమీక్ష సంస్కరణలు అమలులోకి రాగలవని ఆయన అన్నారు.

## కరీంనగర్ మునిసిపాలిటీ

### ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 10— శాసనసభలో ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ టి. నాగిరెడ్డి, శ్రీ అన్నదాత మాధవరావు, శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు, శ్రీ బావిలాల గోపాల కృష్ణయ్య, డాక్టర్ టి ఎస్. మూర్తి సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ- కరీంనగర్ మునిసిపాలిటీకి ఎన్నికలు జరిపించ వలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

"ఈ మునిసిపాలిటీని రద్దు చేయడం ప్రజాస్వామిక విరుద్ధమైన చర్య. ఈ చర్యను ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాము తమ మునిసిపాలిటీని ప్రజాస్వామ్య పద్ధతులపై నిర్వహించేందుకు ప్రతినిధులను ఎన్నుకొనడానికి కరీంనగర్ పౌరులకు, ఓటర్లకు అవకాశం కల్పించాలి" అని ఈ సంయుక్త ప్రకటనలో వారు విషయం చేశారు.

కొన్ని అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపైన కరీంనగర్ మునిసిపాలిటీని జూన్ 15వ తేదీన రద్దుచేశారు.

## రాజస్థాన్ కాంగ్రెసు పార్టీలో స్వతంత్ర సభ్యుని చేరిక

జైపూర్, జులై 10— రాజస్థాన్ అసెంబ్లీలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ కాలూరాం కాంగ్రెసు పార్టీలో చేరినట్టు నేడు స్పీకర్ శ్రీ ఎస్. ఎన్. అచార్య సభలో ప్రకటించారు.

శ్రీ కె. రామ్ జర్మేర్ జిల్లాలోని సివానా నియోజకవర్గం నుంచి ఎన్నికైనాడు.

దీనితో మొత్తం 184 మంది సభ్యులుగల అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ బలం 103 కు పెరిగింది. ఒక స్థానం ఇంకా ఖాళీగా వున్నది.

# భారత - చైనా సరిహద్దు వివాదంలో ఢిల్లీ వైఖరి

## న్యాయసమ్మతమైనదిగా రష్యా సంతృప్తి చెందినట్టు లోకసభలో శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, జులై 10—

చైనాతో సరిహద్దు వివాదంలో భారతదేశం అవలంబిస్తున్న విధానం న్యాయసమ్మతమైనదిగా సోవియెట్ యూనియన్ సంతృప్తి చెందినట్టు తాను భావిస్తున్నానని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ చాగ్లా నేడు లోకసభలో ప్రకటించారు.

భారత చైనా సరిహద్దు వివాదంలో చైనా దృక్పథం ప్రకారం సోవియెట్ పత్రికలలో అదివరలె చిత్రించడం జరుగలేదని ఆయన సభలో వెల్లడించారు. ఇటీవలే ఈ పత్రికలలో పీకింగ్ వాదనను అనుసరించి చైనాలో ఇండియా సరిహద్దులను చూపడం జరిగింది.

శ్రీ హేమదాదుపా ప్రశ్నకు సమాధానంగా సభలో ఈ విషయాన్ని వెల్లడించిన తర్వాత శ్రీ చాగ్లా ఈ ప్రకటనచేశారు.

మన సరిహద్దులపై చైనా వాదనను గుర్తించడంకు మనం సోవియెట్ యూనియన్‌కు కృతజ్ఞత చూపాలని శ్రీ చాగ్లా చెప్పారు.

చైనా సరిహద్దు వాదనను త్రోసిపుచ్చుతూ, టిబెట్‌ను కూడా అసరిహద్దుగా చెబుతూనే రష్యా పత్రికలలో చిత్రించారా అని శ్రీ భట్టాచార్య ప్రశ్నించారు.

దానిని గురించి తాను బచ్చితంగా చెప్పలేనని శ్రీ చాగ్లా అన్నారు.

చేరి పటాలను రూపొందించేటప్పుడు ఒక దేశం భాగాలను మరొక దేశంలోనిగా చిత్రించేప్రమాదంపట్ల జాగరూకత వహించాలని పెక్కుమంది సభ్యులు హెచ్చరించారు.

పటాలలో పటాలను తప్పుగా అచ్చువేసిన సందర్భంలో ఈ విషయాన్ని వెంటనే తగిన అధికారుల దృష్టికి కొనిపోవాలని వారు సూచించారు.

రష్యా భారతదేశం వైఖరిని అర్థంచేసుకొన్నదా లేక, చైనాతో తన శత్రుత్వం కారణంగా మన దృక్పథాన్ని బలపరుస్తున్నదా అని శ్రీ హేమ దాదుపా ప్రశ్నించారు.

రెండవదానికంటె మొదటి విషయం సరియైనదని తాను భావిస్తున్నట్టు శ్రీ చాగ్లా చెప్పారు.

## రాష్ట్రంలో శనగపంట

హైదరాబాద్, జులై 10— కడచిన సంవత్సరం రాష్ట్రంలో 1,74,000 ఎకరాలలో శనగపంట వేయగా 1966-67వ సంవత్సరం 1,71,400 ఎకరాలలో మాత్రమే వేయడం జరిగింది. ఇది రెండు కాలం తడిగుడలకు సమానం.

వికారాబాద్, కృష్ణా, చరంగిల్, హైదరాబాద్ జిల్లాప్రాంతాలలో వంటలమార్పిడి వల్ల ఈ పంట రాబడికి తగ్గింది.

ఈ పంటపర్తాలను వచ్చే రోజులలో వర్షాలు లేకపోయినచో అనిలాబాద్ జిల్లాలో ఈ పంటకగ్గిం.

కడచినసంవత్సరంకంటె ఈసంవత్సరం పరిస్థితి మెరుగుగా వుండడంచేత మిగిలిన జిల్లాలలో ఈ పంట ఎక్కువగావున్నది. అధిక వరదల వల్ల ఉరవడి తక్కువగా కాలాలకాలే దక్షియాలను ఎయిదంవల్ల అనంతపురం జిల్లాలో ఈ పంటను తగ్గింపుకరం జరిగింది. ఈ పంటను వర్షాధారంపైఆధారపడివేస్తారు. సాధారణంగా రాబీ సీజనులో వేస్తారు.

కడచిన సంవత్సరం 17,200 టన్నుల ఉత్పత్తి జరిగగా ఈ సంవత్సరం 17,000 టన్నులు మాత్రమే ఉత్పత్తి అయినాయి

## అగ్నేయ రైల్వేలో టికెట్ లేని ప్రయాణీకుల పట్టివేత

కలకత్తా, జులై 10— అగ్నేయ రైల్వేలో ఇటీవల 2,360 మంది టికెట్లు లేని ప్రయాణీకులను పట్టుకొనడం జరిగింది. జరిమానా విధించినవారిలో 212 మంది రైల్వేకు చెల్లించవలసిన సొమ్ము చెల్లించకపోవడంచే జైలుశిక్ష విధించబడింది.

1966 మంది ప్రయాణీకుల నుంచి రైల్వేకు రు 7,036 లు బకాయి వసూలయింది, 401 మందిపై విచారణ జరిగింది. విచారణ జరిపిన 139 నుంచి జరిమానా ద్వారా రు 1364 లు వసూలయినాయి.

## వాల్తేరు-కుర్దారోడ్డు పాసింజర్ వేళల సవరింపు

కలకత్తా, జులై 10— మామిడికాయల రద్దీ పూర్తయింది కావున 326 డి. ఎస్. వాల్తేరు-కుర్దారోడ్డు పాసింజర్ జులై నెలవ తేదీనుంచి సవరించబడిన వేళలలో నడపబడుతుందని అగ్నేయ రైల్వే పౌర సంబంధాల అధికారి ఒక పత్రికా ప్రకటనచేశారు.

ఈ రైలు వాల్తేరునుంచి ఉదయము 1.20కు లేక ప్రస్తుతం బయలుదేరే వేళకు 55 నిమిషాల తరువాత గాని బయలుదేరి విజయనగరం వరకు తరువాత వేళల ప్రకారం నడచి, అక్కడనుంచి ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం నడుస్తుంది. ఈ బండి ఉదయము 3.10కి బదులుగా 3.25 గంటలకు విజయనగరం చేరుతుంది. అక్కడ నుంచి ఉదయము 3.40కు బయలుదేరుతుంది.

## హిమాచల్ ప్రదేశ్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

### ప్రతిపాదనకు అసెంబ్లీ అనుమతి

సిమ్లా, జులై 10— హిమాచల్ ప్రదేశ్‌లో డాక్టర్ వై.ఎస్. పర్మార్ నాయకత్వాన గల కాంగ్రెసు మంత్రివర్గంపై రెండు అవిశ్వాస తీర్మానాలను ప్రతిపాదించడానికి నేడు అసెంబ్లీ అనుమతి ఇచ్చింది.

శాసనసభ సమావేశం నేడు ప్రారంభమైనప్పుడు ఈ తీర్మానాలు ప్రతిపాదించడానికి సంయుక్త పక్ష సభ్యులు శ్రీ దౌలత్ రామ్ చౌహాన్, శ్రీ పారాసరామ్, శ్రీ టి.ఎస్. నెగి సభవారి అనుమతిని కోరారు. ఇరవై మంది ప్రతిపక్ష సభ్యులు ఈ తీర్మానాలను సమర్థించారు.

జులై 19 వ తేదీన అవిశ్వాస తీర్మానాలపై చర్చ జరుగుతుంది.


రూ. 10 లకే రేడియో

టేబుల్ పిల్బాలో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలకూ గ్యారంటీ



గల జపాన్ తయారీ. ప్రపంచంలో స్థానికంగా అన్ని ప్రదేశాలనుండి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2.00 అవుతుంది. తోలుకేసు ఉచితం. వి. పి. పి. కాయండి. నమ్మకంతో డబ్బు పంపవలసియుండును.

American Trading Agency
Durgiana (R-3) Amritsar



చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు

ఆర్. శంకర నారాయణన్

B. A. B. L.



ప్రసిద్ధవైద్యులు చర్మవ్యాధుల నివారణలు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర, తెల్లమచ్చలు, చిరుదు, నవాయి వగైరా వ్యాధులు గలవారు వారిని సంప్రతించి ఔషధములు పుచ్చుకొనండి.

12 జులై, నెల్లూరు, శ్రీ కోమలాలాల్జీ, జె. జి. స్ట్రీట్.

13&14 జులై, చీరాల, ఉడిపి లాడ్జి.

16 జులై, గుంటూరు, ఉడిపి కృష్ణభవన్, రైల్వేస్టేషన్ రోడ్డు.

16&17 జులై, విజయవాడ, మోతకన్ కేఫ్, సాయిరంగం చౌక్

సంప్రతించు వేళలు: ఉ॥8-12 & సా. 2-5

ANANDA VAIDYASALAI
PALNI (S. I.)



ఏజంట్లు కావలెను

ఈ దిగువపట్లు మా "ఆంధ్రజ్యోతి"కి, "ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక"కు త్వరపడి తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంట్లు కావలెను.

| | |
|---|---|
| ముదినేపల్లి | కృష్ణాజిల్లా |
| కమలూరు | " |
| పీరవల్లి | " |
| ఐగోన్పాలెం | " |
| తెల్లప్రోలు | " |
| కానుమోలు | " |
| నెప్పల్లె | " |
| పూళ్ళ | పశ్చిమగోదావరి జిల్లా |
| దర్శావారగూడెం | — |
| కొప్పాక | — |
| పిడపాడు | — |
| పేటపాలెం | గుంటూరు జిల్లా |
| కానాల | కర్నూలు జిల్లా |
| గాజులపల్లి | — |
| రేడిగుంట | చిత్తూరు జిల్లా |
| బద్వేల్ | కడప జిల్లా |

మేనేజర్,
"ఆంధ్రజ్యోతి".



ఆంధ్ర యూనివర్శిటి

నోటిఫికేషన్

1967 సెప్టెంబరులో జరుగబోయే ఈ దిగువ పరీక్షలు ఆయా వాటికి తెలిపిన తేదీలలో ప్రారంభమగును. ఈ పరీక్షలకు దరఖాస్తు పెట్టుకొన్న అభ్యర్థులు తాము వెళ్ళు చేసుకొన్న సెంటర్లకు పరీక్షల ప్రారంభమునకు మూడు రోజుల ముందుగా సమయిన అయి డెంటిఫికేషన్ సర్టిఫికెట్లను చూపించి స్వయంగా ఆయా సెంటర్ చీఫ్ సూపరింటెండెంటు నుంచి వారి హాల్‌టికెట్లను పొందవలెను.

| | |
|---|---|
| మెట్రిక్యులేషన్ | 11.9.67 |
| ఓరియంటల్ టైటిల్ | 11.9.67 |
| బి. ఎ. బి. ఎస్. సి. బి. కాం | |
| బి. ఎస్. పి. (హోమ్‌సైన్స్, క్రొత్త రెగ్యులేషన్స్ మరియు ఆర్. ఆర్ 1 మరియు 3 సంవత్సరాలు) | 11.9.67 |

యూనివర్శిటీ ఆఫీసు అనుమతిని

(సం) ఎం. గోపాలకృష్ణారెడ్డి,
వాలేరు. రిజిస్ట్రార్.



ఆంధ్ర విశ్వవిద్యాలయం

ప్రకటన

ప్రతి డిగ్రీపరీక్ష దరఖాస్తు ఫారమునకు రు.1/-వసూలు చేసేవిధానము మానివేయుటకు విశ్వవిద్యాలయం నిర్ణయించినారని ఇందుమూలముగా ఎలరకు ప్రకటించడమైనది.

ఏ పరీక్షకు దరఖాస్తు కావలెనో తెలియచేస్తూ వ్యక్తిగత అభ్యర్థనలతోపాటు స్వంత చిరునామాగల స్థానము లంటించిన 9"×4" సైజు కవరు జతపర్చి ఎంపిన మెట్రిక్యులేషను, ప్రీ-యూనివర్శిటీ, బి. ఎ. బి. కాం, ఎం. ఎ. లేదా ఎం. కాం. డిగ్రీపరీక్షలు దరఖాస్తులు ఉచితంగా సరఫరా చేయబడును.

రు. 75/- డిగ్రీపరీక్ష ఫీజు అలాగునే వుంటుంది.

మార్చి-ఏప్రిల్ పరీక్షలకు ఆగస్టు 1వ తేదీనగాని అంతకుముందుగాని, సెప్టెంబరు పరీక్షలకు ఫిబ్రవరి 1వ తేదీనగాని అంతకుముందుగాని పరీక్ష ఫీజులు రసీదులోపాటు దరఖాస్తులు రిజిస్ట్రారుగారికి చేరవలయును.

ఈ క్రింద నుదహరించిన పేనాలటీ చెల్లించినచో పైన నిర్ణయించిన తేదీ తరువాత దరఖాస్తులు చేరినను నిర్ణీత ఫీజు చెల్లించినను అంగీకరించబడును.

మార్చి పరీక్షలు

i) అదే సంవత్సరము ఆగస్టు 2 నుండి ఆగస్టు 10వ తేదీవరకు రు. 5/-

ii) అదే సంవత్సరం ఆగస్టు 11 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు రు. 10/-

సెప్టెంబరు పరీక్షలు

i) అదే సంవత్సరం ఫిబ్రవరి 2 నుండి 10వ తేదీవరకు రు. 5/-

ii) అదే సంవత్సరం ఫిబ్రవరి 11నుండి మార్చి 31వరకు రు. 10/-

తదుపరి మార్చి పరీక్షలకు దరఖాస్తులు అక్టోబరు 15వ తేదీ వరకు, సెప్టెంబరు పరీక్షలకు ఏప్రిలు 15వ తేదీవరకు అంగీకరింపబడును. అలస్యమయినందులకు గల కారణాలు తృప్తికరంగా నున్నచో వైస్-ఛాన్సలర్ నిర్ణయమునకు లోబడి ప్రత్యేకమయిన కేసులలో ఆలస్యముగా వచ్చిన దరఖాస్తులు అంగీకరింపబడును. అలాంటి సందర్భాలలో అదనపు పెనాల్టీ రు 25/- అవగా మొత్తం రు 35/- నిర్ణీత ఫీజుకు అదనంగా వసూలుచేయబడుతుంది. గరిష్ట పెనాల్టీ రు 35/.తో కలిపి వచ్చినవి తరువాత వచ్చిన దరఖాస్తులు తీసుకొనబడవు.

స్వంత చిరునామా గల కవర్లు లేకుండా మరియు ఎక్కువ సంఖ్యలో సరఫరాకు వచ్చిన అభ్యర్థనలు పరిశీలింపబడవు.

పిలవని మరియు పెట్టు బుక్కులు లిస్టుకు ఆంధ్ర విశ్వవిద్యాలయపు ప్రెస్సు, వాల్తేరు రైరక్షరకు దరఖాస్తు చేయండి.

యం. గోపాలకృష్ణారెడ్డి,
రిజిస్ట్రారు.


# "అరబ్ ప్రాంతంనుంచి ఇజ్రాయెల్ వైదొలగాలి"

## అంతవరకు శాంతి అసాధ్యమని భద్రతా సంఘంలో రష్యా హెచ్చరిక

న్యూయార్క్, జులై 10—

ఇజ్రాయెల్ అరబ్ ప్రాంతాన్ని ఆక్రమించి కూర్చొని వున్నంత వరకూ పెద్ద ఎత్తున తిరిగి పోరాటం సంభవించే ప్రమాదం వుంటుందని సోవియెట్ యూనియన్ భద్రతాసంఘాన్ని హెచ్చరించింది.

ఇజ్రాయెలీ దళాలు వెంటనే వైదొలగి, ఇజ్రాయెల్ ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి ఆయా దేశాలకు అప్పగించవలసే సమితి అత్యవసర కర్తవ్యమని రష్యా ముఖ్య ప్రతినిధి డాక్టర్ ఫెడొరెంకో వక్కాణించారు.

సూయజ్ కాల్వ మండలంలో యుద్ధవిరమణనుఉల్లంఘించి మొన్న తొమ్మిది గంటల సేపు జరిగిన పోరాటం తర్వాత విశ్వ అరబ్ రిపబ్లిక్, ఇజ్రాయెల్ దేశాలు రెండూ చేసిన విజ్ఞప్తిపై భద్రతాసంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేసింది.

డాక్టర్ ఫెడొరెంకో ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఇజ్రాయెలీలు "ఓడ దొంగ"లని "బందిపోటు"లని అంటూ, వారు మానవిక విగ్రహం కోల్పోయినట్టు వారి చర్యలు విరూపిస్తున్నవని అన్నారు.

కెర్ అవీన్‌కు వాషింగ్టన్, లండన్, బాన్, "మరికొందరి" మద్దతు కలదని అయన అన్నారు.

ఇజ్రాయెల్ దురాక్రమణను ప్రోత్సహించినవారు కూడా, జరిగినదానికి బాధ్యత వహించవలసి వుంటుందని దురాక్రమణ దారునకు సిగ్గూ, సంకోచం లేకుండా పోయాయని అయన అన్నారు.

అరబ్‌ల హక్కులను కబళించిన దురాక్రమణదారులు అది తమ హక్కుగా పేర్కొంటూ, సిగ్గు విడిచి ప్రత్యారోపణలు చేస్తున్నారని పెడొరెంకో అన్నారు.

భద్రతా సంఘాన్ని తప్పుదారి పట్టించడానికి ఇజ్రాయెల్ ప్రతినిధి సమితిలో మొన్న హీనమైన దొరణి అవలంబించారని ఇజ్రాయెల్ ఆరోపణలు చేయ ప్రయత్నించడం "నగుబాటు" అని అయన అన్నారు.

భద్రతా సంఘం ప్రతిష్ఠగాదేగాక, మొత్తం సమితి అధికారాన్నే కుంగదీస్తుందా అని ప్రశ్నించవలసి చూస్తున్నదని అయన ఇజ్రాయెల్‌ను సమర్థించారు.

బయట్నాం సమస్య, పశ్చిమాసియా పరిస్థితి, కాంగో, సైప్రస్‌లలో తాజా పరిణామాలు సామ్రాజ్యవాదశక్తుల కుయుక్తులేనని రష్యా ప్రతినిధి పేర్కొన్నారు.

### స్పెయిన్ కొత్త ప్రతిపాదన

న్యూయార్క్, జులై 10— అరబ్ ప్రాంతంనుంచి ఇజ్రాయెల్ తన దళాలను ఉపసంహరించాలని జనరల్ అసెంబ్లీ నిర్ణయించేటి తీర్మానంముసాయిదా స్పెయిన్ గత రాత్రి అందచేసినట్టు తెలుస్తుంది.

దురాక్రమణను నిషేధించడానికి, ఉభయ పక్షాలకు తిరిగి దాడిభయం లేకుండా చేయడానికి శాశ్వత శాంతి సాధనకు ముందు వెంటనే సైనిక దళాల ఉపసంహరణ జరగాలని స్పెయిన్ ప్రతిపాదన కోరుతున్నది.

పశ్చిమఆసియా సంక్షోభానికి సంబంధించిన పక్షాలవారు సంబంధం పెట్టుకొనడానికి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తన ప్రతినిధిని కోరాలి.

పశ్చిమాసియా పరిస్థితిని పరిశీలించి అన్ని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని అసెంబ్లీ భద్రతాసంఘాన్ని అదేశించాలని కూడా ఈ తీర్మానం కోరుతున్నది.

అనేక రాజ్యాల ప్రతినిధులు రాజీ తీర్మానం కోసం జరిపిన ప్రయివేట్ సంప్రతింపుల ఫలితంగా స్పెయిన్ ప్రతిపాదన వచ్చింది. జనరల్ అసె

# నెల్లూరు జిల్లాలో దొంగనోట్ల ముద్రణ

## పోలీసులచే నలుగురు వ్యక్తుల అరెస్టు

### కావలిగ్రామంలో ప్రింటింగ్ ప్రెస్, బ్లాకులు, రంగులు, కాగితం కట్టల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, జులై 10 — నెల్లూరు జిల్లాలో కొద్దికాలం నుంచి జరుగుతున్న దొంగనోట్ల ముద్రణ గురించి పోలీసులు దర్యాప్తు జరిపి, నల్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

కావలి గ్రామంలో ఒక వ్యక్తి ఇంటిలో ముద్రణా యంత్రాన్ని, బ్లాకులను, రంగులను, కాగితం కట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టుచేసిన వ్యక్తుల పేర్లు: నెల్లూరు కొత్తపాళెం బజారు ప్రైవేటు ఫౌండ్రి ప్రొప్రయిటర్ పడమటి లక్ష్మీనాయకర్, కోట గ్రామానికి చెందిన గంగవెళ్ళ వెంకటరమణయ్య, కావలి తాలూకాలోని ముంగమూడు గ్రామానికి చెందిన కానూపూరు వెంకటశేషయ్య, కావలి పట్టణానికి చెందిన మన్నేమల రంగారెడ్డి.

కావలిలో మన్నేమల రంగారెడ్డి ఇంటిలో పోలీసులకు ముద్రణాయంత్రం, బ్లాకులు, రంగులు, ఉపయోగించని కాగితాల కట్టలు దొరికాయి.

నెల్లూరు పట్టణంలో దొంగ అయిదు రూపాయలనోట్ల చలామణీ గురించి పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ కంబయ్య సమాచారం సేకరించారు.

### పలపన్ని పటివేత

దొంగనోట్లను చలామణీ చేస్తున్న ముఠాను పట్టుకొనడానికి పోలీసులు ఎత్తు వలపన్నారు.

ఒక సాక్షిని పోలీసులు తయారుచేశారు. ఈ సాక్షి దొంగనోట్ల చలామణీ ముఠానుండి దొంగనోట్లను వసూలైన నోట్లు ఇస్తానన్నాడు. తర్వాత ఈ సాక్షి ఈ సమాచారాన్ని సబ్-ఇన్స్పెక్టరు శ్రీ కంబయ్యకు తెలియచేశాడు.

నెల్లూరు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఎం. పి. రామచంద్రరావు, సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ కంబయ్యలు ఎవరి ప్రదేశంలో సాయిబాబా ప్రైవేటు ఫౌండ్రిపై దాడి చేశారు. 48 వేల విలువగల దొంగ అయిదు రూపాయల నోటును స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఫౌండ్రి ప్రొప్రయిటరీ లక్ష్మణ్ నాయకర్‌ను అరెస్టు చేశారు.

తర్వాత జరిపిన దర్యాప్తులో లక్ష్మణ్ నాయకర్ అనుచరులు ఇద్దరి అడుగుజాడ దొరికింది. ఒకరు కోట గ్రామానికి చెందిన వ్యక్తి. నెల్లూరు పట్టణంలో నక్కలక్ష్మీపురంలో నివసిస్తున్న గంగవెళ్ళ వెంకటరమణయ్య. మరొకరు ముంగమూడు గ్రామానికి చెందిన వెంకటశేషయ్య. ఈ వ్యక్తి కూడా ప్రస్తుతం నెల్లూరులోనే నివసిస్తున్నాడు. వీరిద్దరూ కూడా ఇళ్ళకు ప్రైవేటు కంట్రాక్టర్లమని చెప్పుకుంటూ దొంగనోట్ల ముద్రణ, చలామణీ సాగిస్తున్నారు. వీరికి లక్ష్మణ్‌నాయకర్ బాగా సహకరిస్తున్నాడు.

ఈ లక్ష్మణ్‌నాయకర్ 1959 సంవత్సరంలో మద్రాసు నుంచి నెల్లూరు వచ్చి స్థిరపడ్డాడు. వస్త్రం వీధిలో ప్రైవేటు ఫౌండ్రి పెట్టాడు.

పోలీసులు జరిపిన మరొక దాడిలో 17 వేల విలువగల 3,400 దొంగ అయిదు రూపాయల నోట్లు పోలీసులకు చిక్కాయి.

దొంగనోట్ల చలామణీ ముఠాతో సంబంధం వున్న మరికొంత మంది వ్యక్తులను కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నది.

## విపణివీధి

### బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 10 —

| | |
|---|---|
| వెండి 1 కిలోగ్రాము | 345.00 |
| " 10 గ్రాములు | 3.50 |

### కొబ్బరికాయలు [1000]

| | |
|---|---|
| విజయవాడలో | 390.00 |
| పాలకొల్లులో | 360.00 |
| అమలాపురంలో | 320.00 |

### ధాన్యం

| | |
|---|---|
| అక్కుబళ్ళు | 81.13 |
| వెంబర్లు | 87.13 |

### బియ్యం

| | |
|---|---|
| అక్కుబళ్ళు | 66.50 |
| వెంబర్లు | 78.02 |

### అపరాలు

| | |
|---|---|
| కందులు | 130.00 |
| మినుములు | 180.00 |
| పెసలు | 175.00 |
| శనగలు | 165.00 |
| వేరుశనగకాయ | 121.73 |
| వేరుశనగ పప్పు | 200.00 |
| వేరుశనగ నూనె | 413.00 |

### హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జులై 9 —

శ్రీ కె. జయప్రకాశ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. పోస్ట్ నెం. 43980)

[ధరలు 100 కె. జి. లకు]

| | | |
|---|---|---|
| వరుపు | 225.00 | 280.00 |
| కందులు | 135.00 | 140.00 |
| ఎర్ర కందులు చిన్నవి | 130.00 | 132.00 |
| పెసలు | 140.00 | 145.00 |
| మినుములు | 180.00 | 200.00 |
| శనగలు | 165.00 | 170.00 |
| ఉలవలు | 67.00 | 68.00 |
| వత్తి గింజలు | 7.00 | 17.00 |
| మంచినూనె | 40.50 | — |
| పెద్ద కందిపప్పు | 185.00 | 190.00 |
| చిన్న కందిపప్పు | 175.00 | 180.00 |
| మినపప్పు | 275.00 | 280.00 |
| పెసరపప్పు | 195.00 | 198.00 |
| సిరి శనగపప్పు | 175.00 | 178.00 |
| ఇలాతికాయ | 140.00 | 150.00 |
| ధనియాలు | 150.00 | 180.00 |
| శనగపప్పు | 215.00 | 220.00 |
| బెల్లం | 170.00 | 190.00 |
| మిర్చి | 285.00 | 330.00 |
| పంతపండు | 250.00 | 425.00 |
| ఉల్లిగడ్డలు | 25.00 | 32.00 |
| గోధుమలు | 140.00 | 1.8.00 |
| ఎర్ర గోధుమలు | 125.00 | 131.00 |
| మక్క గోధుమలు | 143.00 | 150.00 |
| కుసుమలు | 100.00 | 112.00 |
| నువ్వులు [తెల్లవి] | 245.00 | 270.00 |
| ఇలాతి వలుకులు చిన్నవి | 155.00 | 162.00 |
| ఇలాతి వలుకులు పెద్దవి | 255.00 | 282.00 |
| ఆముదాలు | 130.00 | 131.00 |
| తైదులు | 72.00 | 73.00 |


శ్రీకాకుళం మున్సిపాలిటీ టెండరు నోటీసు

ఈ దిగువ పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు తే 18-7-67వ సాయంకాలము 4.00 గంటలవరకు సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరుగారిచేగాని, వారి ఎవరి విచేగానికి తీసుకొనబడును. సదరు టెండర్లు అదే రోజున 4.05 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల ఎదుట మున్సిపల్ ఆఫీసులో తెరువబడును. సదరు టెండర్లను ఏ కారణములు తెలుపకుండగనే అంగీకరించుటకు గాని, విరాకరించుటకు కౌన్సిలువారు అధికారములకలిగియున్నారు. టెండరు ఫారములు యారెత్ వివరములు మున్సిపల్ కార్యాలయపు ఆఫీసునుండి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

పని పేరు : మున్సిపల్ సెక్రటరిగారి యొక్క భవన నిర్మాణము.

| | |
|---|---|
| పనిపాటు మొత్తం సుమారు | 32 500/ |
| డిపాజిటు మొత్తం | రు 813/ |

టెండరు షెడ్యూలు ఖరీదు రు 5/

M. A. రషీద్,
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు,
మున్సిపల్ ఆఫీసు శ్రీకాకుళం.

రాష్ట్రవిద్యామంత్రి శ్రీ టి. వి. రాఘవులును 50 వ జన్మదినోత్సవం సందర్భంలో మిత్రులు అభిమానులు అభినందించారు

## విశాఖపట్నం వార్తలు

### పాఠశాలలలో విద్యార్థులకు సీట్లు కొరత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) తెర్రేచుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని

విశాఖపట్నం, జులై 9 — ఇక్కడి కోరారు.

హైస్కూల్స్‌లో ఆరవతరగతిలోకి విద్యార్థి, విద్యార్థినులకు సీట్లు దొరకడంలేదు. పట్నంలో వని హైస్కూల్స్ వున్నప్పటికి ఆరవ తరగతిలోకి సీట్లు దొరకకపోవడం పిల్లల తల్లిదండ్రులకు గిడ్డనమస్య అయింది.

పురవాలక వసతుం ఆధ్వర్యాన వున్న ప్రాథమిక పాఠశాలల నుంచి అయిదవ తరగతి ఉత్తీర్ణులైన బాల బాలికలకు హైస్కూలులో ఆరవ తరగతిలోకి సీట్లు కొరకు హైస్కూలు అధ్వర్యాన జరిగిన "ప్రవేశ పరీక్ష"లో ఉత్తీర్ణులైనప్పటికి సిఫారసులు లేకుండా సీట్లు దొరకడంలేదు.

ఉద్యోగాలలో బదిలి అయి వచ్చిన వారి పిల్లలకు హైస్కూల్స్‌లో సీట్లు దొరకడం మహా కష్టంగా వున్నది.

పట్నంలో బాలికలకు, బాలురకు ప్రత్యేకంగా మరి మూడు హైస్కూల్స్ ప్రారంభించినప్పటికినదోయే విద్యార్థులువున్నారు.

కొన్ని బోర్డు ప్రతి విద్యార్థి దగ్గర నూర్ జీతంతోపాటు ఏడి రూపాయలు అదనం పుచ్చుకొంటున్నారు

### రైల్వే కాలనీలో హైస్కూల్

వాల్టేరు సౌత్ ఈస్టర్న్ రైల్వేమెన్సు కాంగ్రెసు కార్యకర్తల కృషి ఫలితంగా రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో విరాజంబరంగా హైస్కూలు ప్రారంభోత్సవం చేశారు. సమావేశానికి అగ్నేయ రైల్వే మెన్సు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణరావు హాజరయారు. ఈ హైస్కూల్‌లో 6, 7, 8, 9 తరగతులలో పెక్కుమంది విద్యార్థులు ప్రవేశిస్తున్నారు.

### జీతాల చెల్లింపులో జాప్యం

విశాఖపట్నం మిసెస్ ఎ. వి. ఎస్ కాలేజి ఉపాధ్యాయులకు చెల్లింపవలసివున్న రెండు నెలల జీతాల బకాయిలను వెంటనే చెల్లించకుండే ఉపాధ్యాయులంతా తరగతులకు హాజరు కారన్నట్లు తెలుస్తున్నది.

ఏప్రిల్, మే, జూన్ నెలల జీతాలు చిరక చెల్లించలేదట. మొన్న ఏప్రిల్ జీతం పుచ్చుకున్నారు.

రెండునెలల జీతాల బకాయిలు త్వరలో వచ్చేటట్టు చేయడానికి తాము కృషిచేయగలమని కాలేజి ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు.

### పాత్ర పోషకులలో సైన్స్ కోర్సు

#### విద్యార్థుల స్థాయికి మించివున్నట్టు అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

